


epaper. aksharakalam. com

# అక్షర కలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

AK NEWS 24X7

సంపుటి : 19 సంచిక : 181 | 27-09-2026 ఆదివారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 8 వెల : రూ.1.00



## కులమతాలకు అతీతంగా ఇందిరమ్మ
# పాలన: మంత్రి పొంగులేటి

**జనగామ:**

రాష్ట్రంలో కులమతాలకు అతీతంగా ఇందిరమ్మ పాలన సాగుతోందని తెలంగాణ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జనగామలో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి.. అర్హులైన పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. దసరా నాటికి 2,18,000 ఇళ్లు పూర్తవుతాయన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో కేవలం కొన్ని నియోజకవర్గాలకే ఇళ్లు ఇచ్చారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పేదల కోసం పని చేస్తుందని, గత ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాలను కూడా కొనసాగి స్తున్నామని చేశారు.



## పాలిచ్చే బర్రెను పక్కకు పెట్టి.. దున్నపోతును
# తెచ్చుకున్నారు: కేటీఆర్

**హైదరాబాద్:**

పాలిచ్చే బర్రెను పక్కకు పెట్టి.. ప్రజలు తన్నే దున్నపోతును తెచ్చుకున్నారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ (ఖు=) వ్యాఖ్యానించారు. పని చేస్తున్న ప్రభుత్వం కాళ్లల్లో కట్టెలు పెట్టొద్దనే కేసీఆర్ బయటికి రావట్లేదని తెలిపారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మూడేళ్లు కేసీఆర్ బయటకు రాకపోయినా ఆదరణ తగ్గలేదన్నారు. ఆయన బయటకి కనిపించకపోయినా.. ప్రజల గుండెల్లో భద్రంగా ఉన్నారన్నారు. ప్రతి మహిళ, ప్రతి ఆడబిడ్డ ఇవాళ కేసీఆర్‌ను తలచుకుంటున్నారని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు సమయానికి రైతుబంధు పడేదని గుర్తు చేస్తూ.. ఈ ప్రభుత్వం ఇప్పటికే మూడుసార్లు రైతుభరోసా ఎగ్గొట్టిందన్నారు.



### సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు
# పద్మభూషణ్ ఇవ్వాలి: బెంగాల్ బీజేపీ అధ్యక్షుడు సామిక్ భట్టాచార్య

కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ (జజుజ +ఝఅవంష్త్ర ఖబఝితీ)కు పద్మభూషణ్ పురస్కారం ఇవ్వాలని పశ్చిమ బెంగాల్ బీజేపీ అధ్యక్షుడు సామిక్ భట్టాచార్య డిమాండ్ చేశారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలను హింసకు తావులేకుండా నిర్వహించడంలో జ్ఞానేశ్ కుమార్ కీలక పాత్ర పోషించారని ఆయన పేర్కొన్నారు. అలాగే, ఓటర్ల జాబితా నుంచి బంగ్లాదేశీయుల పేర్లను తొలగించడంలోనూ చొరవ చూపారని భట్టాచార్య ప్రశంసించారు. పశ్చిమ బెంగాల్‌లో ఇటీవల జరిగిన ఎన్నికల్లో ప్రజలు ఎలాంటి భయాందోళనలు లేకుండా ఓటు వేసే పరిస్థితి ఏర్పడిందని సామిక్ భట్టాచార్య అన్నారు.

2



### ముంబై బీచ్‌లో చెత్త
# తొలగింపు.. రంగంలోకి దిగిన సీఎం భార్య, కుమార్తె..

గణేశ్ నిమజ్జనం అనంతరం ముంబైలోని జుహూ బీచ్ వద్ద ప్రత్యేక శుభ్రతా కార్యక్రమం చేపట్టారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ భార్య అమృత, కుమార్తె దివిజ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దివ్యాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'సీ షోర్ షైన్ 2026' కార్యక్రమంలో భాగంగా శనివారం జుహూ తీరంలో భారీగా క్లీన్ అప్ కార్యక్రమం చేపట్టారు. అనంత చతుర్దశి సందర్భంగా శుక్రవారం ముంబైలో గణేశ్ విగ్రహాల నిమజ్జనం జరిగింది. మరుసటి రోజే జుహూ బీచ్‌లో సముద్ర తీరాన్ని శుభ్రం చేసేందుకు 'సీ షోర్ షైన్ 2026' కార్యక్రమాన్ని నిర్వహించారు.

2



### నాగాలాండ్‌లో విషాదం.. కల్తీ
# మద్యం సేవించి 19 మంది మృతి

నాగాలాండ్‌లో విషాదం చోటుచేసుకుంది. అనుమానాస్పద కల్తీ మద్యం సేవించిన తర్వాత 2 రోజుల వ్యవధిలో 19 మంది మృతి చెందారు. మృతుల్లో మొకోక్‌చుంగ్ జిల్లాకు చెందినవారు 8 మంది, తుయెన్సాంగ్ జిల్లావాసులు 11 మంది ఉన్నారు. ఈ విషాద ఘటనపై దర్యాప్తు చేపట్టేందుకు పోలీసులు సిట్‌ను ఏర్పాటు చేసింది అనుమానిత కల్తీ మద్యం ఎక్కడి నుంచి వచ్చింది?

### ఉత్తర్ ప్రదేశ్ ఇంటర్నేషనల్ ట్రేడ్
# షో గ్రాండ్ సక్సెస్!



2

ఉత్తర్ ప్రదేశ్ ఇంటర్నేషనల్ ట్రేడ్ షో (ఖూ×ఖూ) 2026 వేదికగా యూపీ పారిశ్రామికాభివృద్ధికి కీలక అడుగు పడింది. యమునా ఎక్స్‌ప్రెస్‌వే ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలో వివిధ రంగాలకు చెందిన ఐదు ప్రముఖ సంస్థలకు రూ. 469 కోట్ల అంచనా వ్యయంతో పారిశ్రామిక ప్రాజెక్టుల ఏర్పాటుకు స్థల కేటాయింపు పత్రాలను కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి అమిత్ షా అందించారు. 71,190 చదరపు మీటర్ల భూమిని కేటాయించారు.



2

### ప్రశాంతంగా గణేశ్ నిమజ్జనాలు పూర్తి..
# పోలీసులకు సీపీ సజ్జనార్ అభినందనలు

భాగ్యనగరంలోని నాలుగు కమిషనరేట్‌లలో విజయవంతంగా గణేశ్ శోభాయాత్రలు ముగిశాయని హైదరాబాద్ కమిషనర్ సజ్జనార్ ( ) వ్యాఖ్యానించారు. ఈ వేడుకకు సహకరించిన అన్నిశాఖల అధికారులను అభినందించారు.

### ఖైరతాబాద్ ఉప ఎన్నికలో
# తెలంగాణ రక్షణ సేన పోటీ చేస్తుంది



2

ఖైరతాబాద్ అసెంబ్లీ ఉప ఎన్నికలో తెలంగాణ రక్షణ సేన పోటీ చేస్తుందని ఆ పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రకటించారు. ఉప ఎన్నికలో తమ అభ్యర్థిని నిలబెడతామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా దానం నాగేందర్ పార్టీ మార్పు అంశంపైనా ఆమె స్పందించారు. ఓ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి మరో పార్టీ తరఫున ఎంపీగా పోటీ చేయడాన్ని తప్పుబట్టారు. ఇలాంటి చర్యలు సమర్థనీయం కాదన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఓటర్ల జాబితా సవరణపైనా కవిత స్పందించారు.

### దేవుళ్ల దగ్గర రాజకీయ నేతల పాటలు
# పెట్టడం సరికాదు: ఎమ్మెల్యే సంజయ్



**జగిత్యాల,**

జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్ చేశారు. దేవుళ్ల దగ్గర రాజకీయ నేతల పాటలు పెట్టడమేంటని ప్రశ్నించారు. ఇది ముమ్మాటికీ విష సంస్కృతినే అని చెప్పారు. హైదరాబాద్ సంస్కృతి జగిత్యాలకు కూడా పాకిందని తెలిపారు. వినాయకుడి దగ్గర శివపార్వతుల పాటలు పెట్టాలని సూచించారు. కనీసం గణేశ్ వాహనం ఎలుక గురించి పాడిన అభ్యంతరం లేదని ఎమ్మెల్యే సంజయ్ చెప్పుకొచ్చారు. రాజకీయ నేతల పాటలు పెడితే పోలీసులు జోక్యం చేసుకోవాల్సిందేనని స్పష్టం చేశారు. దేవుడి పాటల విషయంలో రాజకీయాలు వద్దని చెప్పారు. 'నేను రేవంత్‌రెడ్డితో కలిసి పని చేస్తున్నా.. అంత మాత్రానా జై రేవంత్‌రెడ్డి' అని అనాల్సిన పని లేదని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు.



2

### తెలంగాణ తెగువకు నిలువెత్తు
# నిదర్శనం చాకలి ఐలమ్మ: కేసీఆర్

### 'ఉగ్రవాదాన్ని ఆపకపోతే
# పరిణామాలు తప్పవు'.. పాక్‌కు భారత్ హెచ్చరిక

2

ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం వేదికగా భారత్, పాకిస్థాన్ మధ్య మాటల యుద్ధం జరిగింది. పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రసంగంలో కశ్మీర్ సహా 2025లో భారత్-పాక్ ఘర్షణ, సింధు జలాల ఒప్పందం తదితర అంశాలను ప్రస్తావించారు.



# కేంద్ర కులగణనలో బీసీల లెక్క చెప్పాలి

బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి కృషి

కేంద్రం చేస్తున్న కులగణనలో బీసీల లెక్క తేలాలి

కోర్టు కేసుల నేపథ్యంలో రిజర్వేషన్లలో జాప్యం

చాకలి ఐలమ్మ గొప్ప వ్యక్తి

ఇంకా అక్కడక్కడా దొరల పాలన

మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి



**సిద్దిపేట జిల్లా,**

బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి తమ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. ఈరోజు (శనివారం) సిద్దిపేట జిల్లాలోని వేములవాడ రోడ్డులో నిర్వహించిన చాకలి ఐలమ్మ 131వ జయంతిలో మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, కలెక్టర్ హైమావతి , సీపీ రష్మీ పెరుమాళ్ పాల్గొన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి మంత్రులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీల లెక్కలను కేంద్ర ప్రభుత్వం తీస్తోందని.. బీసీల లెక్కలను ఎందుకు చెప్పట్లేదని ప్రశ్నించారు. కేంద్రం చేస్తున్న కులగణనలో బీసీల లెక్క తేలాలని డిమాండ్ చేశారు. కోర్టు కేసుల నేపథ్యంలో రిజర్వేషన్లలో జాప్యం జరుగుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

### చాకలి ఐలమ్మ గొప్ప వ్యక్తి: మంత్రి వాకిటి శ్రీహరి

చాకలి ఐలమ్మ గొప్ప వ్యక్తి అని మంత్రి వాకిటి శ్రీహరి కొనియాడారు. ఇసునూర్ దొరపై ఆమె పోరాటం చేశారని తెలిపారు. ఇంకా అక్కడక్కడా దొరల పాలన కనబడుతోందని మంత్రి పేర్కొన్నారు.

## సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు పద్మభూషణ్ ఇవ్వాలి: బెంగాల్ బీజేపీ అధ్యక్షుడు సామిక్ భట్టాచార్య

**కోల్‌కతా:**

కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ (జజుజ +ఖుఅవంష్ర ఖబఖుతీ)కు పద్మభూషణ్ పురస్కారం ఇవ్వాలని పశ్చిమ బెంగాల్ బీజేపీ అధ్యక్షుడు సామిక్ భట్టాచార్య డిమాండ్ చేశారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలను హింసకు తావులేకుండా నిర్వహించడంలో జ్ఞానేశ్ కుమార్ కీలక పాత్ర పోషించారని ఆయన పేర్కొన్నారు. అలాగే, ఓటర్ల జాబితా నుంచి బంగ్లాదేశీయుల పేర్లను తొలగించడంలోనూ చొరవ చూపారని భట్టాచార్య ప్రశంసించారు. పశ్చిమ బెంగాల్‌లో ఇటీవల జరిగిన ఎన్నికల్లో ప్రజలు ఎలాంటి భయాందోళనలు లేకుండా ఓటు వేసే పరిస్థితి ఏర్పడిందని సామిక్ భట్టాచార్య అన్నారు. ఎన్నికల సమయంలో హత్యలు వంటి ఘటనలు చోటుచేసుకోలేదని, ఇందుకు జ్ఞానేశ్ కుమార్ కృషి కారణమని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రజలు ఇలాంటి ఎన్నికలను చాలా అరుదుగా చూశారని, అందుకే సీఈసీకి బెంగాల్ ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారని పేర్కొన్నారు. భారతదేశపు మూడో అత్యున్నత పౌర పురస్కారమైన పద్మభూషణ్‌ను ఆయనకు ఇవ్వాలని ప్రతిపాదించారు. ఎన్నికల సంఘం పనితీరుపై ప్రస్తుతం వివాదం కొనసాగుతున్న వేళ భట్టాచార్య వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఈ సందర్భంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ూ×=) ప్రక్రియ, సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను సామిక్ భట్టాచార్య ఖండించారు. అలాగే, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై చేసిన ఆరోపణలనూ కొట్టిపారేశారు. ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడి ప్రజాస్వామ్యానికి పునాదిగా ఉన్న ఓటు హక్కును దెబ్బతీస్తున్నారనే రాహుల్ ఆరోపణలను ఆయన తోసిపుచ్చారు.

## ముంబై బీచ్‌లో చెత్త తొలగింపు.. రంగంలోకి దిగిన సీఎం భార్య, కుమార్తె..

**ఇంటర్నెట్ డెస్క్:**

గణేశ్ నిమజ్జనం అనంతరం ముంబైలోని జుహూ బీచ్ వద్ద ప్రత్యేక శుభ్రతా కార్యక్రమం చేపట్టారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ భార్య అమృత, కుమార్తె దివిజ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దివ్యాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'సీ షోర్ షైన్ 2026' కార్యక్రమంలో భాగంగా శనివారం జుహూ తీరంలో భారీగా క్లీన్ అప్ కార్యక్రమం చేపట్టారు. అనంత చతుర్దశి సందర్భంగా శుక్రవారం ముంబైలో గణేశ్ విగ్రహాల నిమజ్జనం జరిగింది. మరుసటి రోజే జుహూ బీచ్‌లో సముద్ర తీరాన్ని శుభ్రం చేసేందుకు 'సీ షోర్ షైన్ 2026' కార్యక్రమాన్ని నిర్వహించారు. మహారాష్ట్ర సీఎం భార్య అమృత, దివిజ స్వయంగా ఈ కార్యక్రమంలో పాల్గొని తీరంలో ఉన్న వ్యర్థాలను తొలగించారు. దివ్యాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'సీ షోర్ షైన్' కార్యక్రమాన్ని ఏటా నిర్వహిస్తున్నారు.. సముద్ర తీరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించడం, సామాజిక భాగస్వామ్యాన్ని పెంచడం ఈ కార్యక్రమం వెనుక ముఖ్య ఉద్దేశం . గతంలోనూ ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, స్వచ్ఛంద కార్యకర్తలు పాల్గొన్నారు. 2024లో వెర్సోవా బీచ్‌లో నిర్వహించిన కార్యక్రమానికి 3,000 మందికి పైగా స్వచ్ఛంద కార్యకర్తలు హాజరైనట్లు దివ్యాజ్ ఫౌండేషన్ తెలిపింది.

## నాగాలాండ్‌లో విషాదం.. కల్తీ మద్యం సేవించి 19 మంది మృతి

**ఇంటర్నెట్ డెస్క్:**

నాగాలాండ్‌లో విషాదం చోటుచేసుకుంది. అనుమానాస్పద కల్తీ మద్యం సేవించిన తర్వాత 2 రోజుల వ్యవధిలో 19 మంది మృతి చెందారు. మృతుల్లో మొకోక్‌చుంగ్ జిల్లాకు చెందినవారు 8 మంది, తుయెన్సాంగ్ జిల్లావాసులు 11 మంది ఉన్నారు. ఈ విషాద ఘటనపై దర్యాప్తు చేపట్టేందుకు పోలీసులు సిట్‌ను ఏర్పాటు చేసింది ఆ రాష్ట్ర ప్రభుత్వం. ఏఎస్పీ బుంగ్‌లాంగ్ చాంగ్ నేతృత్వంలో ఈ బృందం పనిచేయనుంది. అనుమానిత కల్తీ మద్యం ఎక్కడి నుంచి వచ్చింది? ఎవరు సరఫరా చేశారు? దాని వెనుక అసలు సూత్రధారులు ఎవరనే కోణంలో అధికారులు దర్యాప్తు కొనసాగిస్తున్నరు. ఫోరెన్సిక్ పరీక్షల నివేదిక అనంతరం మరణాలకు గల కారణాలపై స్పష్టత వచ్చే అవకాశముంది. ఈ ఘటనతో పోలీసులు ఆ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఇప్పటివరకు 19 మందిని అరెస్ట్ చేసి, సుమారు 3 వేల మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. అనుమానిత కల్తీ మద్యం సరఫరా మార్గాన్ని అరికట్టే దిశగా అధికారులు చర్యలు ముమ్మరం చేశారు. కాగా..1990 నుంచి నాగాలాండ్‌లో మద్య నిషేధ చట్టం అమల్లో ఉంది. అయినప్పటికీ అక్రమ మద్యం సరఫరాపై కేసులు నమోదవుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో గుర్తు తెలియని, లేబుల్ లేని అనుమానాస్పద అక్రమ మద్యాన్ని సేవించొద్దని అధికారులు ప్రజలకు సూచించారు.

## ఉత్తర్ ప్రదేశ్ ఇంటర్నేషనల్ ట్రేడ్ షో గ్రాండ్ సక్సెస్!

**ఢిల్లీ,**

ఉత్తర్ ప్రదేశ్ ఇంటర్నేషనల్ ట్రేడ్ షో (ఖూ×ఖూ) 2026 వేదికగా యూపీ పారిశ్రామికాభివృద్ధికి కీలక అడుగు పడింది. యమునా ఎక్స్‌ప్రెస్‌వే ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ అథారిటీ (జు×ణూ) పరిధిలో వివిధ రంగాలకు చెందిన ఐదు ప్రముఖ సంస్థలకు రూ. 469 కోట్ల అంచనా వ్యయంతో పారిశ్రామిక ప్రాజెక్టుల ఏర్పాటుకు స్థల కేటాయింపు పత్రాలను కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి అమిత్ షా అందించారు. ఈ కేటాయింపుల ద్వార్ జు×ణూ ప్రాంతంలో మొత్తం 71,190 చదరపు మీటర్ల భూమిని కేటాయించారు. ఈ ఐదు ప్రాజెక్టులు అందుబాటులోకి రావడం ద్వారా దాదాపు 4,625 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. కేవలం పెట్టుబడి ప్రతిపాదనల స్థాయిలోనే కాకుండా, వాటిని నేరుగా క్షేత్రస్థాయిలో అమలు చేయడానికి ఈ కార్యక్రమం బాటలు వేసింది. కేటాయింపు పత్రాల అందజేత అనంతరం పారిశ్రామికవేత్తలతో కేంద్ర హోం మంత్రి అమిత్ షా ముఖాముఖి మాట్లాడారు. ఉత్తర్ ప్రదేశ్‌లో పారిశ్రామిక రంగాన్ని వేగవంతం చేయడం, స్థానిక తయారీ శక్తిని పెంచడం, సరఫరా గొలుసును బలోపేతం చేయడంపై ఆయన చర్చించారు. ప్రతిపాదించిన ప్రాజెక్టులు త్వరగా ఉత్పత్తి దశకు చేరుకునేలా పనులు వేగవంతం చేయాలని ఈ సందర్భంగా పారిశ్రామికవేత్తలను అమిత్ షా కోరారు.

## ఖైరతాబాద్ ఉప ఎన్నికలో తెలంగాణ రక్షణ సేన పోటీ చేస్తుంది

### కల్వకుంట్ల కవిత ప్రకటన

**హైదరాబాద్:**

ఖైరతాబాద్ అసెంబ్లీ ఉప ఎన్నికలో తెలంగాణ రక్షణ సేన పోటీ చేస్తుందని ఆ పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రకటించారు. ఉప ఎన్నికలో తమ అభ్యర్థిని నిలబెడతామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా దానం నాగేందర్ పార్టీ మార్పు అంశంపైనా ఆమె స్పందించారు. ఓ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి మరో పార్టీ తరఫున ఎంపీగా పోటీ చేయడాన్ని తప్పుబట్టారు. ఇలాంటి చర్యలు సమర్థనీయం కాదన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఓటర్ల జాబితా సవరణపైనా కవిత స్పందించారు. క్లరికల్ తప్పిదాల కారణంగా అధికారులు ఓట్లు తొలగిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయని అన్నారు. బీజేపీ ప్రోత్సాహంతో కుట్రపూరితంగా ఓట్ల తొలగింపు జరుగుతోందనే చర్చ ప్రజల్లో ఉందని కవిత పేర్కొన్నారు.

**ఆదిలాబాద్ రిమ్స్ ఘటన బాధాకరం..**

ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ.. ఆదిలాబాద్ రిమ్స్‌లో చిన్నారుల మరణాలు అత్యంత బాధాకరమని అన్నారు. తెలంగాణలో విద్య, వైద్య రంగాలను ప్రభుత్వం సరిదిద్దాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. చిన్నారుల మరణాలపై ప్రభుత్వం సమగ్రంగా దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైద్య సేవలు సరిగా అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. నిమ్స్, నీలోఫర్ వంటి ఆస్పత్రుల్లో మంత్రులు ఫోన్ చేసినా బెడ్లు దొరకని పరిస్థితి ఉందని చెప్పుకొచ్చారు. పదకొండు రకాల ఆరోగ్య పథకాలకు కాంగ్రెస్ ప్రభుత్వం తగిన బడ్జెట్ కేటాయించలేదని కవిత ఆరోపించారు. ఆరోగ్యశ్రీ బకాయిలనూ ఇప్పటికీ విడుదల చేయలేదని మండిపడ్డారు.

**పిల్లలు చనిపోతుంటే సింగపూర్ ఎలా చేస్తారు..**

ప్రభుత్వ ఆస్పత్రులను మంత్రులు పట్టించుకోవడం లేదని కవిత విమర్శించారు. ప్రభుత్వ హాస్టళు ,, ఆస్పత్రులను ఆయా జిల్లాల కలెక్టర్లు క్రమం తప్పకుండా సందర్శించాలని సూచించారు. ప్రతి జిల్లాలో తెలంగాణ రక్షణ సేన తరఫున ప్రభుత్వ వైద్యశాలలను సందర్శించి పరిస్థితులను పరిశీలిస్తామని తెలిపారు. ఇంతమంది చిన్నారులు మరణిస్తుంటే తెలంగాణను డల్లాస్, సింగపూర్ తరహాలో అభివృద్ధి చేస్తామని ఎలా చెబుతారని సీఎం, మంత్రులను ప్రశ్నించారు. మరోవైపు, ఐటీడీఏకు కేంద్రం నుంచి వచ్చిన నిధుల్లో 70 శాతం వినియోగించలేదని కవిత ఆరోపించారు. కోఠి ఆస్పత్రిలో మిడ్‌డే మీల్స్ ఏర్పాటు చేస్తామన్న ప్రతిపాదనను గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అనుమతించలేదని పేర్కొన్నారు.

**నా ఫామ్‌హౌస్ కబ్జా భూమిలో లేదు..**

తన ఫామ్‌హౌస్‌పై వస్తున్న ఆరోపణలను కవిత ఖండించారు. అక్కడ ఎలాంటి అక్రమ భూములు లేవని, ఇనాం, కబ్జా లేదా అసైన్డ్ భూమి లేదని చెప్పారు. తన ఫామ్‌హౌస్ ఎఫ్‌టీఎల్ పరిధిలో లేదని, తన ఆస్తుల వివరాలన్నీ ఎన్నికల అఫిడవిట్‌లో వెల్లడించామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తనపై, ప్రతిపక్షాలపై విమర్శలు చేయడం ద్వారా అసలు సమస్యల నుంచి దృష్టి మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ పెద్దలు గతంలో కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ఫామ్‌హౌస్‌కు వెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని కవిత పేర్కొన్నారు.

## తెలంగాణ తెగువకు నిలువెత్తు నిదర్శనం చాకలి ఐలమ్మ: కేసీఆర్

**హైదరాబాద్,**

చాకలి ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (ఖజ=) నివాళులు అర్పించారు. తెలంగాణ ఆత్మగౌరవ ధిక్కార స్వరం.. రాష్ట్ర తెగువకు ఆమె నిలువెత్తు నిదర్శనమని కొనియాడారు. తెలంగాణ రైతాంగం, సబ్బండ కులాల అభ్యున్నతే లక్ష్యంగా పరిపాలన కొనసాగిస్తేనే ఆమెకు నిజమైన నివాళి అర్పించినవాళ్లమవుతామని పేర్కొన్నారు. ఈ మేరకు కేసీఆర్ ఓ ప్రకటన విడుదల చేశారు. నాటి రాచరిక పాలనలో, రాష్ట్ర రైతాంగ న్యాయమైన హక్కుల కోసం, ధిక్కార స్వరం వినిపించిన ధీర వనిత అని ప్రశంసించారు. అణచివేతకు గురవుతున్న సబ్బండ కులాల ఆత్మగౌరవ ప్రతీక ఐలమ్మ అని కొనియాడారు.

ఐలమ్మ పోరాటం నేటి తరానికి ఆదర్శనీయం..

నాటి భూస్వాములను ఎదిరించి ధిక్కార స్ఫూర్తిని.. నాటి చట్టాల పరిధిలో న్యాయస్థానంలోనూ పోరాడి గెలిచి ప్రజాస్వామిక నిబద్ధతను ప్రదర్శించిన ఐలమ్మ పోరాటం నేటి తరానికి ఆదర్శనీయమని కేసీఆర్ ప్రశంసించారు. ప్రజా ఆకాంక్షలకు వ్యతిరేకంగా సాగుతున్న, అస్తవ్యస్త పాలనా రాజకీయ పరిస్థితుల్లో ఆమె ప్రజాస్వామిక పోరాట స్ఫూర్తి, ప్రదర్శించిన రాష్ట్ర తెగువ నేటి యువతకు అనుసరణీయమని పేర్కొన్నారు. శాంతియుత పంథాలో తాను ప్రారంభించిన మలిదశ తెలంగాణ సాధన పోరాటంలో ఐలమ్మ అందించిన పోరాటం ఇమిడి ఉందని తెలిపారు. చాకలి ఐలమ్మ గొప్పతనాన్ని భవిష్యత్తు తరాలకు చాటేలా.. బీఆర్ఎస్ హయాంలో ఆమె జయంతిని అధికారికంగా నిర్వహించే సంప్రదాయాన్ని తీసుకువచ్చామని అన్నారు.

## ప్రశాంతంగా గణేశ్ నిమజ్జనాలు పూర్తి.. పోలీసులకు సీపీ సజ్జనార్ అభినందనలు

**హైదరాబాద్,**

భాగ్యనగరంలోని నాలుగు కమిషనరేట్‌లలో విజయవంతంగా గణేశ్ శోభాయాత్రలు ముగిశాయని హైదరాబాద్ కమిషనర్ సజ్జనార్ ( ) వ్యాఖ్యానించారు. ఈ వేడుకకు సహకరించిన అన్నిశాఖల అధికారులను అభినందించారు. హోం గార్డ్ నుంచి ఐపీఎస్ అధికారుల వరకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈరోజు (శనివారం) హైదరాబాద్‌లో మీడియాతో సీపీ సజ్జనార్ మాట్లాడారు. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఎక్కువగా శోభాయాత్రలు జరిగాయని వెల్లడించారు.

**ఖైరతాబాద్, బాలాపూర్ గణపతుల విగ్రహాలను సమయానికి నిమజ్జనం చేశాం..**

భాగ్యనగరంలోని గణేశ్ నిమజ్జనోత్సవాల బందోబస్తు కోసం తెలంగాణలోని బయట జిల్లాల నుంచి సిబ్బందిని రప్పించామని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిమజ్జనాలను విజయవంతంగా పూర్తి చేశామని తెలిపారు. ఖైరతాబాద్, బాలాపూర్ వినాయకుల విగ్రహాలను సమయానికి నిమజ్జనం చేశామని వెల్లడించారు. భాగ్యనగర్ ఉత్సవ సమితి వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈసారి గణనాథుల విగ్రహాలను దర్శించుకోవడానికి భక్తులు ఎక్కువగా వచ్చారని అన్నారు. 30 లక్షలకు పైగా భక్తులు ఖైరతాబాద్ గణేశ్‌ను దర్శించుకున్నారని చెప్పారు. బాలాపూర్ లంబోదరుడిని 15 లక్షల మంది భక్తులు దర్శనం చేసుకున్నారని వెల్లడించారు.

**48 గంటల పాటు పోలీసులు నిద్ర లేకుండా పనిచేశారు..**

వినాయకుల శోభాయాత్రాల్లో కొన్ని కొన్ని లోపాలను గుర్తించామని.. వచ్చే రోజుల్లో వీటిని సరిదిద్దుకుంటామని సీపీ సజ్జనార్ చెప్పారు. రాబోయే రోజుల్లో మెరుగైన సేవలను అందిస్తామని స్పష్టం చేశారు. పోలీసు అధికారులు నిద్ర లేకుండా బందోబస్తు చేశారని తెలిపారు. శోభాయాత్రలో కలర్ పేపర్‌తో చాలా ఇబ్బంది అవుతోందని.. వచ్చేసారి వీటిని బ్యాన్ చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అన్నదానం చేసే ప్రాంతాల్లో చెత్తను ఇష్టానుసారంగా వేస్తున్నారని.. అది చాలా ఇబ్బందిగా మారిందని తెలిపారు. శోభాయాత్రలో అల్లరి చేసిన మందుబాబులపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. పోలీస్ అధికారులు ఈ వేడుక కోసం 48 గంటల పాటు నిద్ర లేకుండా పనిచేశారని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు.

## 'ఉగ్రవాదాన్ని ఆపకపోతే పరిణామాలు తప్పవు'.. పాక్‌కు భారత్ హెచ్చరిక

**ఇంటర్నెట్ డెస్క్:**

ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం వేదికగా భారత్, పాకిస్థాన్ మధ్య మాటల యుద్ధం జరిగింది. పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రసంగంలో కశ్మీర్ సహా 2025లో భారత్–పాక్ ఘర్షణ, సింధు జలాల ఒప్పందం తదితర అంశాలను ప్రస్తావించారు. బదులుగా భారత్ తన 'రైట్ టు రిప్లై' ద్వారా దీటుగా స్పందించింది. పాక్ ఉగ్రవాదానికి మద్దతిస్తోందని ఆరోపిస్తూనే.. ఆ పరిస్థితులు అలాగే కొనసాగిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించింది. ఈ విషయమై భారత రాయబారి పేటల్ గహ్లోత్ మాట్లాడుతూ.. షెహబాజ్ వ్యాఖ్యలు వింతగా ఉన్నాయన్నారు. ఉగ్రవాదంపై పాక్ వైఖరిని ప్రశ్నించిన ఆమె.. పగలు భద్రత గురించి మాట్లాడుతూనే, రాత్రివేళ ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. ఈ సందర్భంగా అల్‌ఖైదా మాజీ అధినేత ఒసామా బిన్‌లాడెన్ పాక్‌లోనే ఉన్నారన్న విషయాన్నీ ప్రస్తావించింది భారత్. 9/11 దాడుల సూత్రధారి పాక్‌లోని సైనిక అకాడమీకి సమీపంలో నివసించిన విషయాన్ని గుర్తుచేసింది. 'ఉగ్రవాదంపై మాకు ఆత్మరక్షణ హక్కు ఉంది. దానిని వినియోగిస్తాం. పాకిస్థాన్ నుంచి ఉగ్రవాదం కొనసాగితే పరిణామాలు తప్పవు' అని స్పష్టం చేసింది. 2025లో పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడికి ప్రతిస్పందనగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' అంశాన్ని కూడా భారత్ ప్రస్తావించింది. ఉగ్రవాదులకు ఎక్కడా దాక్కునేందుకు అవకాశముండదని గతంలోనే చూపామని చెప్పుకొచ్చింది. ఐరాసలో తన ప్రసంగంలో షెహబాజ్ షరీఫ్ కశ్మీర్ అంశాన్ని మరోసారి ప్రస్తావించారు. దక్షిణాసియాలో 2025 తరహా ఘర్షణలు పునరావృతం కాకూడదంటే కశ్మీర్ సమస్యకు న్యాయమైన, సముచితమైన పరిష్కారం అవసరమన్నారు. దీనిపై స్పందించిన భారత్.. జమ్మూకశ్మీర్ భారత్‌లోనే అంతర్భాగమని స్పష్టం చేసింది. పీఓకేలో మానవ హక్కుల పరిస్థితిపై దృష్టి సారించాలని కోరింది. అక్కడి ప్రజలను అడిగితే పాక్ ప్రభుత్వ చర్యలు, మానవ హక్కుల ఉల్లంఘనల గురించి తెలుస్తాయని భారత ప్రతినిధి వ్యాఖ్యానించారు. ఇక ప్రజాస్వామ్యం, మానవ హక్కులపై మాట్లాడిన భారత్.. పాక్‌లో సైన్యానిదే ప్రధాన పాత్ర అని, ప్రభుత్వాలు మారినా కీలక నిర్ణయాల విషయంలో ఆ ప్రభావం కొనసాగుతోందని ఆరోపించింది. ఆ దేశంలో మైనారిటీల పట్ల వ్యవహరిస్తున్న తీరును, అక్కడి దైవదూషణ చట్టాలను కూడా ప్రస్తావించింది.

# వార్డెన్ ని సస్పెండ్ చేయాలి. మునిగేలా. శివ ప్రశాంత్,

అక్షర కలం / భద్రాచలం



భద్రాచలం ఎస్టీ గర్ల్స్ హాస్టల్‌లో విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా, అభ్యంతరకరమైన పదజాలంతో మాట్లాడిన వార్డెన్‌పై వెంటనే చర్యలు తీసుకుని సస్పెండ్ చేయాలని ాణాఖ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మునిగేలా శివ ప్రశాంత్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గత వారం రోజులు క్రిత జరిగిన ఘటనపైవిద్యార్థినులు స్వయంగా తమకు ఎదురవుతున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా, డీడీ, పీఓలు స్పందించకపోవడం బాధాకరమని ఆయన అన్నారు. విద్యార్థినుల ఫిర్యాదులపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన ఆయన అన్నారు. రాతపూర్వకంగా విద్యార్థులు అధికారులకు ఇచ్చినప్పటికీ చర్యలు తీసుకోవడం బాధాకరమని ఆయన అన్నారు. అధికారులు కేవలం డిప్యూటేషన్ ఇచ్చి చేతులు దులుపుకోవడం సరైన పద్ధతి కాదని విమర్శించారు. విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించినట్లు వచ్చిన ఫిర్యాదులను అధికారులు తీవ్రంగా పరిగణించి, నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థినులకు భద్రత కల్పించడంతో పాటు, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. వెంటనే వార్డెన్‌ను సస్పెండ్ చేసి, విద్యార్థినుల ఫిర్యాదులపై చర్యలు తీసుకోకపోతే ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను ఆశ్రయించి ఫిర్యాదు చేస్తామని శివ ప్రశాంత్ హెచ్చరించారు.

# బ్రతికుండగానే డెత్ సర్టిఫికెట్ జారీ చేసిన విషయం పై విచారణ చేయాలి. ----- టిడిపి ఇల్లందు నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ.

అక్షరకలం ఇల్లెందు ప్రతినిధి:-



పలుకుబడి ఉంటే చాలు ఏదైనా సాధ్యమనేలా వ్యవహరిస్తున్న దళారీ వ్యవస్థను అరికట్టాలని తెలుగుదేశం పార్టీ ఇల్లందు నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఇల్లందు నియోజకవర్గం కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ మాట్లాడుతూ ఇల్లందు పట్టణంలోని ఏడవ వార్డుకు చెందిన బొల్లం రాములు బ్రతికుండగానే డెత్ సర్టిఫికెట్ జారీ చేసిన ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపించి కారకుల పై చర్యలు తీసుకోవాలని, దళారి వ్యవస్థ అన్ని ప్రభుత్వ శాఖల్లో తమ ఇష్టానుసారంగా సంబంధితులకు సంబంధం లేకుండానే వారి నెంబర్లతోటి ఆన్లైన్ చేసి సర్టిఫికెట్ తీసుకున్న దాఖలాలు ఇదివరకు కూడా జరిగేయని ఇప్పుడు అలాంటిదే చూస్తున్నామని ఇందులో ఆస్తి మార్పు సహ అన్ని వ్యవహారాలు సదరు దళారి వ్యక్తికి ఎలాంటి విచారణ లేకుండా నిర్లక్ష్యంగా ధ్రువ పత్రం జారీ చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వారిని శిక్షించాలని బొల్లం రాములు కు న్యాయం చేయాలని ముద్రగడ డిమాండ్ చేశారు. బ్రతికి ఉన్న బొల్లం రాములకు ప్రమేయం లేకుండా ఆస్తి బదులయింపు జరగడం బాధాకరమైన విషయం అన్నారు. క్షేత్రస్థాయిలో విచారణ జరపకుండా ఫేక్ సర్టిఫికెట్లు ఆధారంగా డబ్బులకు కక్కుర్తి పడిన సంబంధిత అధికారులపై ప్రభుత్వం పూర్తిగా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, బాధితుడికి న్యాయం జరిగేదాకా తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# ఇల్లందు బస్సు డిపో డైల్ యువర్ డి. ఎం. పట్టణ ప్రజల సమస్యల పరంపర. స్పందించిన డిఎం సుభాషిని.

అక్షర కలం ఇల్లందు ప్రతినిధి:-

టి జి ఎస్ ఆర్ టి సి ఇల్లందు డిపోలో డయల్ యువర్ డిఎం కార్యక్రమం శనివారం మధ్యాహ్నం 12 గంటల నుంచి 1 గంట వరకు నిర్వహించిన ఇల్లందు బస్సు డిపో డైల్ యువర్ డిఎం కార్యక్రమానికి ప్రజల నుండి అపూర్వ ప్రశ్నల పరంపర కొనసాగింది. ఇందుకు డిపో డిఎం సుభాషిని ఫోన్లో ప్రజలు అడిగిన ప్రశ్నలకు సహనంతో స్పందించి సమస్యల నివారణకు కృషి చేస్తానని పేర్కొనడం అభినందనీయమని పలువురు పట్టణ ప్రయాణికులు పేర్కొన్నారు. ఈ ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజల నుండి పరిసరాల ప్రాంతాల నుండి

ప్రయాణికులు అడిగిన వివిధ రకాలైన ప్రశ్నలకు ఇల్లందు డిపో మేనేజర్ సుభాషిని సమాధానాలు ఇచ్చారు. వీటిలో ప్రధానంగా ఇల్లెందు నుంచి విజయవాడకు, ఇల్లెందు నుండి వరంగల్ సిద్దిపేట మీదుగా మెదక్ కొత్త సర్వీసులు ఏర్పాటు చేయవలసిందిగా ప్రజలు మనవి చేశారు. ఇల్లందు పట్టణంలోని జగదాంబ సెంటర్లో మూలమలుపు వద్ద బస్సులు ఆపుతున్నారని ఈ విషయమై అభ్యంతరాలు తెలుపుతూ డి ఎం ఆలోచించాలనితెలియజేసినారు. గవర్నమెంట్ హాస్పిటల్ స్టేజి వద్ద, ఓపెన్ కాస్ట్ స్టేజి వద్ద , నిజాంపేట స్టేజి వద్ద బస్సులను ఆపడం లేదని డ్రైవర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఫిర్యాదు చేసినారు. మహబూబాబాద్ రూట్ లోని సత్యనారాయణపురం నుండి చిన్న కిష్టాపురం, పెద్ద కిస్టాపురం గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని ప్రజలు కోరారు. ఖమ్మం నుంచి ఇల్లెందుకు రాత్రి పది గంటలు దాటిన తర్వాత బస్సు సౌకర్యం కల్పించాలని, ఖమ్మం నుండి నేరుగా గుండాలకు సర్వీస్ ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరారు. ఇల్లందు నుంచి వయా ఆళ్ల పల్లి క్రాస్ రోడ్ మీదుగా మర్కోడుకు పల్లె వెలుగు సర్వీస్ నడిపించాలని ఎక్కువమంది ప్రజాప్రతినిధులు ప్రయాణికులు కోరారు. ఇల్లందు నుంచి వయా శెట్టిపల్లి మీదుగా గుండాలకు ఉదయం 8 గంటలకు బస్సు ఏర్పాటు చేయాలని కోరారు. ఇల్లందు మాణిక్యారం రూట్ లొ మసివాగు, ముత్తారంపట్ట,వీరాపురం, శాంతి నగరం, పంపు గూడెం గ్రామాల మీదుగా మాణిక్యారం సర్వీసును నడిపించాలని కోరారు.

ఇల్లందు నుండి హైదరాబాద్ కు ఒక ఏసీ సర్వీసును ఏర్పాటు చేయాలని, ఈ విషయాన్ని డిఎం సుభాషిని ఆలోచించాలని వెంటనే ఏర్పాటు చేయాలని పట్టణ ప్రజలు కోరారు. ఇల్లందు కొత్తగూడెం రూట్ లో బొజ్జయిగూడెం స్టేజి వద్ద ఎక్స్ప్రెస్ బస్సులను ఆపాలని గ్రామ ప్రజలు కోరారు. ఇల్లందు బస్ స్టేషన్ లో మినరల్ వాటర్ ఏర్పాటు చేయాలని, మరుగుదొడ్లను 24 గంటలు తెరిచి ఉంచాలని, ఇల్లందు నుండి వివిధ ప్రాంతాలకు వెళ్లే బస్సు సమయాలను తెలుపు ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలని అనేకమంది ఫోన్లో కోరారు. ప్రయాణికుల నుంచి వచ్చిన వివిధ సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని వారి యొక్క అమూల్యమైన సూచనలను తప్పకుండా



ఆచరణలో పెడతామని ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని డిపో మేనేజర్ సుభాషిని పట్టణ పరిసరాల ప్రాంత ప్రజలకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఇల్లందు బస్సు డిపో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మోడీ పాలనను నిరసిస్తూ జైల్భరో

## -ధరల నియంత్రణలో విఫలం
## -రేవంత్... హామీలు అమలు చేయకపోతే ఆందోళన
## -అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి
## -సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశంలో బాగం

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం: మోడీ పాలనను నిరసిస్తూ దేశ వ్యాప్తంగా విస్తృత పద్ధతుల్లో ఆందోళన నిర్వహించనున్నట్లు సిపిఐ జాతీయ సమితి -సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. అక్టోబర్, నవంబర్ మాసాల్లో మోడీ పాలనకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యపరుస్తూ డిసెంబర్ -రెండు, మూడు, నాలుగు తేదీలలో జైల్భరో కార్యక్రమాన్ని నిర్వహించి ఐదు లక్షల మంది అరెస్టు కానున్నట్లు ఆయన తెలిపారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశం శనివారం ఏనుగు గాంధీ అధ్యక్షతన స్థానిక గిరిప్రసాద్ భవన్లో జరిగింది. సమావేశంలో బాగం మాట్లాడుతూ మోడీ ప్రభుత్వ రంగ సంస్థలను బిజెపి అనుబంధ సంఘాలుగా మార్చివేశారని సిబిఐ, ఎన్ఫోర్స్మెంట్, ఎన్నికల సంఘం సహ వివిధ సంస్థలు 'స్వతంత్రను కోల్పోయాయన్నారు. బిజెపి పాలన ప్రజలకు వ్యతిరేకంగా సాగుతుందని ఆయన ఆరోపించారు. కార్పొరేట్ల కోసం సాగుతున్న ఈ పాలనను నిరసిస్తూ ఆందోళన చేపట్టనున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా వైఫల్యం చెందిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అర్హులైన అందరికీ ఇండ్లు ఇవ్వాలని హేమంతరావు డిమాండ్ చేశారు. కేవలం కాంగ్రెస్




పార్టీ సిఫారసు చేసిన వారికి మాత్రమే ఇండ్లు ఇచ్చి అసలైన పేదలకు అన్యాయం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. రాజకీయాలతో -సంబంధం లేకుండా అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి మూడేళ్లు కావస్తున్నా కొన్ని హామీలకు సంబంధించి కనీసం ఊసెత్తడం లేదన్నారు. హామీల అమలుకు కార్యాచరణ ప్రకటించాలని హేమంతరావు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో భూ బాగోతం నడుస్తుందని అధికార, విపక్షాల మధ్య విమర్శ, ప్రతి విమర్శలలో ప్రజా సమస్యలు పక్కదారి పడుతున్నాయన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పరస్పర ఆరోపణల ద్వారా అక్రమ ఆస్తుల వ్యవహారం వెలుగు చూస్తుందని కానీ పేదల సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ లతో పాటు కాంగ్రెస్ ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి అమలు కాలేదని ఆయన తెలిపారు. -ఎల్నినో ప్రభావం కారణంగా ఈ ఏడాది రైతులకు తీవ్ర నష్టం వాటిల్లనుందని రైతాంగాన్ని ఆదుకునేందుకు ప్రత్యేక కార్యాచరణను ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. వర్షాల కారణంగా వృథాగా పోతున్న వర్షపు నీటిని చెరువులకు మళ్లించి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నీటిని సంరక్షించాలని ఆయన కోరారు. సాగర్ ఎడమ కాలువ ద్వారా జిల్లాలో చెరువులు, కుంటలు నింపాలని ఇందు కొరకు ఒక ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలన్నారు. అనేక దశాబ్దాలుగా పేదలు, దళితులు సాగు చేసుకుంటున్న భూములపై వారికే హక్కు కల్పించాలని -ఆయన కోరారు. ఐదారు దశాబ్దాలుగా పేదలు సాగు చేసుకుంటున్న భూములను ప్రభుత్వ భూములుగా చూపడం అన్యాయమన్నారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు సామాన్యులను బతకనియని స్థితిని నెట్టివేశాయని ఆయన తెలిపారు. ఒక పక్క సంక్షేమ పథకాలు నిలిచిపోయి మరో పక్క నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి సామాన్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆరోపించారు. భారత కమ్యూనిస్టు పార్టీ ప్రజల పక్షాన సమరశీల పోరాటాలకు సిద్ధమైందని ఆయన ప్రకటించారు. ఒక పక్క పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని పటిష్టం చేస్తూ మరో పక్క ప్రజా ఉద్యమ నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు హేమంతరావు తెలిపారు. సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ కార్యక్రమాల నివేదికను ప్రవేశపెట్టగా ఈ సమావేశంలో సిపిఐ కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ నివాళులు

అక్షర కలం, అందోలు ప్రతినిధి:

చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ పక్కన ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి



సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో ధైర్యసాహసాలతో పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తి చిరస్మరణీయమని అన్నారు. పేదలు, అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి జగదీష్, నాయకులు రామప్ప, నగేష్ ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొని ఐలమ్మకు నివాళులర్పించారు.

# తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ ధైర్యసాహసాలు, స్ఫూర్తిదాయకం..:-జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

అక్షర కలం, అందోలు ప్రతినిధి:

తెలంగాణ వీరవనిత, రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను శనివారం సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్,



పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యసాహసాలు ప్రజాస్వామిక పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచాయని అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం



సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఐలమ్మ చూపిన ధైర్యం, ఆత్మగౌరవం తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తికి ప్రతీకగా నిలిచాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ అధికారి పద్మావతి, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ సదా నాగరాజు, ఆర్ఐలు సురేష్ నాయక్, రాజశేఖర్ రెడ్డి, ఎస్‌బీ ఎస్ఐలు, డీపీఓ సిబ్బంది పాల్గొన్నారు.

# అలరించిన శ్రీహర్ష డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ పార్టీ వేడుకలు

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 26:

జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని శ్రీహర్ష డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో జిల్లాలోని వేంపల్లి లోగల మంచిర్యాల గార్డెన్ లో శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించిన ఫ్రెషర్స్ పార్టీ వేడుకలు ఆద్యంతం వీక్షకులను విశేషంగా అలరించాయి. కళాశాలలో చేరిన మొదటి సంవత్సరం డిగ్రీ విద్యార్థులకు రెండవ, ఫైనల్ ఇయర్స్ విద్యార్థినీ విద్యార్థులు




స్నేహపూర్వకంగా ఏర్పాటు చేసిన ఈ ఫ్రెషర్స్ పార్టీ వేడుకల్లో విద్యార్థిని విద్యార్థులు ఎంత ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ కళాశాల పల్లె భూమేష్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కళాశాలలో విద్యార్థులు లక్ష్యంతో చదవాలని, ఆ విధంగా చదివిన వారు మాత్రమే జీవితంలో స్థిరపడతారని తెలిపారు. కళాశాలలో చదివిన ప్రతి విద్యార్థికి విద్యతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్, పర్సనాలిటీ డెవలప్మెంట్ పై ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని, వాటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని, ఏదో ఒక రంగంలో స్థిరపడాలని కోరారు. అనంతరం 2026 లో కాకతీయ యూనివర్సిటీ స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మెమెంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు పోటు మనోహర్ రెడ్డి, తనుగుల శ్రావణ్, ప్రిన్సిపాల్ అనిత రాగూర్, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులకు 40శాతం లాభాల వాటా చెల్లించాలి

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 26:

సింగరేణి యాజమాన్యం గత ఆర్థిక సంవత్సరం 2025 - 26 లో సింగరేణికి వచ్చిన వాస్తవ లాభాలను వెంటనే ప్రకటించి, అందులో నుండి 40 శాతం వాటాను కార్మికులకు, కాంట్రాక్ట్ కార్మికులకు చెల్లించాలని సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ (టీఎన్టియుసి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఠాకూర్ మణి రాం సింగ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఏరియాలోని శాంతిఖని గని లాంగ్ వాల్ ప్రాజెక్ట్ లో యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ద్వార సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మణి రాం సింగ్ మాట్లాడుతూ, ఆర్థిక సంవత్సరం ముగిసి ఐదు నెలలు గడుస్తున్నా సింగరేణి యాజమాన్యం వాస్తవ లాభాలను ప్రకటించకపోవడంతో కార్మికులు ఆందోళన చెందుతున్నారన్నారు. సింగరేణి ప్రగతికి కార్మికులే పునాదులని, 2025-26 ఆర్థిక సంవత్సరానికి 60 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్యం నిర్ణయించగా, 50 మిలియన్ టన్నులు సాధించడం జరిగిందని, వెంటనే వాస్తవ లాభాలను ప్రకటించి, చెల్లించే తేదీని సైతం ఖరారు చేయాలని డిమాండ్ చేశారు. గత సంవత్సరం కాంట్రాక్ట్ కార్మికులకు కేవలం 5 వేల రూపాయలు మాత్రమే లాభాల వాటా చెల్లించారని, ఈసారి పర్మినెంట్ కార్మికులతో సమానంగా కాంట్రాక్ట్ కార్మికులకు సైతం వాటా చెల్లించాలన్నారు. అదే విధంగా కార్మికుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని, నాలుగు లేబర్ కోడ్ల రద్దు చేయాలని, కార్మికులకు సొంత ఇంటి పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతన చట్టం ప్రకారం నెలకు 26,000 రూపాయలు తగ్గకుండా వేతనం ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం, కోల్ ఇండియా తరహాలో మొదటి కేటగిరీ వేతనం అమలు చేయాలన్నారు. మెడికల్ కార్డు సిపిఆర్ఎంఎస్ లో అధికారులకు, కార్మికులకు వ్యత్యాసం లేకుండా 25 లక్షల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రిటైర్డ్ కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పెన్షన్ పెంచాలన్నారు. భూగర్భ, ఓపెన్ కాస్ట్ గనులలో పనిచేస్తున్న కార్మికులకు సరైన పనిముట్లు లేక ఇబ్బంది పడుతుంటే, మైన్స్ కమిటీలో మాట్లాడి ఇప్పించాల్సింది పోయి గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు ధర్నాలు చేయడం సిగ్గుచేటని విమర్శించారు. వెంటనే పనిముట్లు సరఫరా చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోల్ బెల్ట్ ప్రాంత ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, వాస్తవ లాభాలను ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేనియెడల టిఎన్టియుసి ఆధ్వర్యంలో అన్ని ఏరియా జిఎం కార్యాలయాల ముందు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. అనంతరం శాంతిఖని గని లాంగ్ వాల్ ప్రాజెక్ట్ ఎస్ఓఎం కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గని పిట్ కార్యదర్శి జి శంకర్, ఏరియా ఆర్గనైజర్ బొల్లు మల్లయ్య, గజ్జె దుర్గయ్య, ఐతర వేణి, హరీష్, పి శ్రావణ్ కుమార్, ప్రవాస దుర్గయ్య, పుల్లూరి పోచమల్లు, ఎండి అన్వర్ లు పాల్గొన్నారు.



అక్షర కలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# మలుపులు తిరుగుతున్న ఈసీ వ్యవహారం

ఓటర్ల జాబితాల ప్రత్యేక విస్తృత సవరణ (సర్) ప్రక్రియ భారత ఎన్నికల సంఘంలో తీవ్ర కలకలం రేపుతోంది. అర్హులైన ఓటర్ల పేరును జాబితా నుంచి తొలగించడం, అలాగే అధికారిక నిర్ణయాలలో పారదర్శకత లోపించడంపై దేశవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత 10 నెలల్లో ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషీలు ఈసీ తీసుకున్న పలు నిర్ణయాలపై దాదాపు 14 సార్లు అధికారికంగా అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు కథనాలు వెలువడటంతో ఈ వివాదం మరింత ముదిరింది. సుప్రీంకోర్టు గతంలో పలు కేసుల్లో ఇచ్చిన తీర్పుల్ని ఉల్లంఘిస్తూ తీసుకున్న నిర్ణయాలపై ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ కు కోర్టు ధిక్కార చర్యల ముప్పు పొంచి ఉంది. దేశవ్యాప్తంగా ప్రత్యేక ఓటర్ల జాబితాల సవరణ సందర్భంగా ఎన్నికల సంఘంలో ఇతర కమిషనర్ల అంగీకారం లేకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న జ్ఞానేష్.. అదే సమయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల్నీ బేఖాతరు చేశారు. తోటి కమిషనర్లు అభ్యంతరాలు చెబుతున్నా. పట్టించుకోకుండా కోర్టు తీర్పుల్ని ఉల్లంఘించిన వ్యవహారంలో సీఈసీ జ్ఞానేష్ పై కోర్టు ధిక్కార చర్యలకు రంగం సిద్ధమవుతోంది సీఈసీ జ్ఞానేష్ కుమార్ గతంలో సుప్రీంకోర్టు వివిధ సందర్భాల్లో ఇచ్చిన తీర్పుల్ని ఉల్లంఘించడం ద్వారా కోర్టు ధిక్కారానికి పాల్పడ్డారని, ఆయనపై క్రిమినల్ కోర్టు ధిక్కార చర్యల కోసం పిటిషన్ దాఖలు చేసేందుకు అనుమతి ఇవ్వాలంటూ అటార్నీ జనరల్ వెంకట రమణిని సుప్రీంకోర్టు లాయర్ బ్రజేష్ సింగ్ కోరారు. తాజాగా ఇండియన్ ఎక్స్ ప్రెస్ పరిశోధనాత్మక కథనంలో పేర్కొన్న విధంగా జ్ఞానేష్.. తోటి కమిషనర్ల కంటే ప్రత్యేకంగా భావిస్తూ, ఏకపక్షంగా తీసుకున్న కోర్టు ధిక్కార నిర్ణయాలపై సమీక్ష అవసరమని బ్రజేష్ సింగ్ తెలిపారు.ఓటర్ల తొలగింపును 'అనిధికారికమైనది, చట్టవిరుద్ధమైనది' అని కమిషనర్ సంధు లిఖితపూర్వకంగా పేర్కొనడం ఎన్నికల సంఘం అంతర్గత విభేదాలను బట్టబయలు చేసింది మామూలుగా లేదు! ఓటర్ల జాబితా ప్రక్రియ పరిమాణం ఈ చర్చను మరింత తీవ్రతరం చేసింది. సాఐఆర్ మూడో దశలో 17 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో 6.15 కోట్ల మంది ఓటర్లు ముసాయిదా జాబితాల నుంచి మాయమయ్యారు. వీరిలో 4.52 కోట్ల మంది గైర్హాజరైనట్లు, 1.11 కోట్ల మంది మరణించినట్లు, 49.58 లక్షల మందికి రెండు చోట్ల ఓట్లు ఉన్నట్లు వర్గీకరించారు. దీనివల్ల ఆయా ప్రాంతాల్లో ఓటర్ల సంఖ్య 36.08 కోట్ల నుంచి 29.93 కోట్లకు పడిపోయింది. 2024 లోక్‌సభ ఎన్నికల జాబితాతో పోలిస్తే ఇది నికరంగా 15.7 శాతం(దాదాపు 5.57 కోట్లు) తగ్గుదలను సూచిస్తోంది. అయితే తొలగించబడిన ప్రతి ఒక్కరూ అనర్హులు కాదని, అభ్యంతరాలు తెలిపి పేర్లను పునరుద్ధరించుకోవడానికి ఈసీ అవకాశం ఇచ్చినప్పటికీ.. పెద్ద ఎత్తున గైర్హాజరుగా వర్గీకరించబడటం అనుమానాలకు తావిస్తోంది. ఈ వివాదం ఇప్పుడు కేవలం ఎన్నికల సంఘం, రాజకీయ పార్టీల మధ్యనే కాకుండా, ఓటర్ల మధ్య కూడా కొనసాగుతోంది. వన్‌ఇండియా నిర్వహించిన ఓ అభిప్రాయ సేకరణలో సాఐఆర్ ప్రక్రియపై స్థానికులు తీవ్ర భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఓటర్ల జాబితాలో తమ పేర్లు లేకపోవడంతో ఎన్నికల సంఘంపై నమ్మకం కోల్పోయామని కొందరు చెప్పగా.. మరికొందరు ఎన్నికల సంఘంపై తమ విశ్వాసం కొనసాగుతోందని, నకిలీ, వేరే చోటికి మారిన లేదా ఇతరత్రా అనర్హమైన పేర్లను తొలగించడానికి ఈ సవరణ అవసరమని తాము నమ్ముతున్నామని తెలిపారు. ఆటోడ్రైవర్ రాజన్న మాట్లాడుతూ.. పాత జాబితాలో ఉండి ప్రతిసారీ ఓటు హక్కును వినియోగించుకుంటున్న తమ కుటుంబంలోని నలుగురు పేర్లు కొత్త జాబితాలో లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఆధార్ పత్రాలు, ఫోటోలతో ఆఫీసుల చుట్టూ తిరిగినా ప్రయోజనం లేకపోయిందని.. రెక్కాడితే గానీ డొక్కాడని తమలాంటి వారికి ఈ ప్రక్రియ నరకంగా మారిందని వాపోయారు. అలాగే క్యాబ్ డ్రైవర్ నవీర్, మరో వ్యక్తి శంకర్‌లు మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా ఈ ప్రాంతంలోనే నివసిస్తున్నా తమ ఓటు హక్కు రద్దవ్వడంతో ఎన్నికల వ్యవస్థపైనే నమ్మకం పోయిందని ఆందోళన చెందారు అయితే ఈ సాఐఆర్ ప్రక్రియను సమర్థించే వారు కూడా లేకపోలేదు. నకిలీ ఓట్లను, ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయిన వారి పేర్లను తొలగించడానికి ఇటువంటి సవరణలు అవసరమేనని బీజాపూర్?కు చెందిన




శివానంద్ అభిప్రాయపడ్డారు. ప్రియ అనే యువతి మాట్లాడుతూ.. ఈ సవరణ అవసరమే అయినప్పటికీ సరైన పద్ధతిలో జరగాలని, బతికి ఉన్న తమ అమ్మమ్మ పేరును తొలగించి చనిపోయిన వారి పేర్లను జాబితాలో కొనసాగించడం నిర్వహణ లోపానికి నిదర్శనమని చెప్పారు. ఏది ఏమైనప్పటికీ.. లక్షలాది మంది ఓటు హక్కు కోల్పోవడం రాబోయే ఎన్నికల ఫలితాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని.. నిష్పక్షమైన ఓటింగ్ ప్రక్రియ కోసం ఎన్నికల సంఘం వెంటనే పారదర్శక చర్యలు చేపట్టాలని ఓటర్లు కోరుతున్నారు.చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీనామా చేయాలని కాక్రోచ్ జనతా పార్టీ దీప్కే డెడ్ లైన్ పెట్టారు. దేశంలో అత్యున్నత విద్యాసంస్థ అయిన ఐఐటీలో మరో విద్యార్థి నిండు ప్రాణం బలైపోయి, విద్యార్థి లోకం నిరసన వ్యక్తం చేస్తోంది. అయితే ఆ విద్యార్థుల ఉద్యమాన్ని అసలు పట్టించుకోని ఈ జెన్ జీ దీప్కే రాజకీయ వివాదంలోకి మాత్రం పరుగెత్తుకు వచ్చేస్తున్నారు. విద్యాసంస్థల్లో ఒత్తిడి, యువత ఆత్మహత్యలపై దేశవ్యాప్తంగా చర్చ జరగాలని, విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని మేధావులు, విద్యార్థి సంఘాలు గళమెత్తుతుంటే.. కాక్రోచ్ జనతా పార్టీ మాత్రం చీఫ్ ఎలక్షన్ కమిషనర్ పై ఆరోపణలు చేస్తున్నారు.కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ అది దేశద్రోహి అని.. జ్ఞానేష్ కుమార్ భారత ప్రజాస్వామ్యానికే పెనుముప్పుగా మారారు అంటూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న వాదనను వినిపిస్తూ మీడియా ముందుకు వచ్చారు. వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల ప్రక్రియను కాపాడాలంటే ఆయన వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని, రాబోయే 48 గంటల్లోగా తప్పుకోకపోతే దేశవ్యాప్తంగా భారీ ఎత్తున నిరసనలకు దిగుతామని దీప్కే అల్టిమేటం జారీ చేశారు అయితే ఇప్పుడు మళ్లీ.. ఓ కేంద్ర మంత్రిని రాజీనామా చేయించినట్లుగా సీఈసీని రాజీనామా చేయిస్తారా లేదా అన్నది వేచి చూడాలి.

## ప్రత్యేక డయాలసిస్ యూనిట్ ఏర్పాటు చేయాలి

### మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుకు వినతి

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 26:**

జిల్లా పేద ప్రజల కోసం నూతనంగా ప్రారంభించబోయే ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పూర్తి సౌకర్యాలతో ప్రత్యేక డయాలసిస్ యూనిట్ ఏర్పాటు చేయాలని సామాజిక కార్యకర్త వంజరి వెంకటేష్ కోరారు. డయాలసిస్ రోగుల ఆధ్వర్యంలో



శనివారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని మంచిర్యాల ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు కు వినతి పత్రం అందజేశారు. అనంతరం వెంకటేష్ మాట్లాడుతూ, మంచిర్యాల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని డయాలసిస్ సెంటర్ శిథిలావస్థలో ఉండటంతో, ప్రమాదం జరిగే అవకాశం ఉందని తెలిపారు. తాత్కాలికంగా పాత మెడికల్ కాలేజీలో షెడ్డు ఇచ్చినా అక్కడ కనీస వసతులు లేవని ఆరోపించారు. రక్త పరీక్షలకు, డాక్టర్ పర్యవేక్షణకు దూరంగా ఉన్న ఆసుపత్రికి వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. విద్యుత్ సరఫరా కు అంతరాయం ఏర్పడితే, కనీసం జనరేటర్ సౌకర్యం సైతం లేదన్నారు. దీంతో అత్యవసర పరిస్థితుల్లో ఉన్న రోగులను తరలించడం కష్టంగా ఉందని తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు జనరల్ ఆసుపత్రిలో డయాలసిస్ బ్లాక్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, రావుల లక్ష్మీ బాబు, అడిగోప్పల మురళి, బండి హరీష్, నాగవత్ శేఖర్ నాయక్, రావుల రాంచందర్, రావుల మల్లయ్య లు పాల్గొన్నారు.

## పర్యాటక అభివృద్ధికి జిల్లాలో అపార అవకాశాలు.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 26:**

ప్రకృతి వనరులు, పర్యావరణ సమతుల్యత, చారిత్రక, ఆధ్యాత్మిక, సాహస పర్యాటకానికి జిల్లాలో అపార అవకాశాలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు జిల్లా అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, జిల్లా రెవెన్యూ అధికారి మోతీరామ్, జిల్లా పర్యాటక నోడల్ అధికారి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు లతో కలిసి హాజరై, మంచిర్యాల జిల్లా పర్యాటక స్థలాల గురించి జిల్లా టూరిజం నోడల్ ఆఫీసర్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ తయారు చేసిన మంచిర్యాల టూరిజం డిపార్ట్మెంట్ లోగోతో పాటు టూరిజం మ్యాగజైన్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలో పర్యాటక ప్రాంతాలకు ఉన్న సామర్థ్యంతో పోలిస్తే ప్రస్తుతం పర్యాటకుల రాక తక్కువగా ఉందని, జిల్లాలోని పర్యాటక ప్రదేశాలను విస్తృతంగా ప్రచారం చేసి పర్యాటకుల సంఖ్యను పెంచేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలోని పర్యాటక ప్రాంతాల





వివరాలను మ్యాగజైన్‌తో పాటు జిల్లా అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఎకో టూరిజంతో పాటు టెంపుల్ టూరిజాన్ని అభివృద్ధి చేయడానికి చర్యలు చేపడుతున్నామని, సాహస పర్యాటకానికి అనువైన ప్రాంతాలలో రాక్ క్లైంబింగ్ వంటి కార్యక్రమాలను ప్రోత్సహించడంతో పాటు, శివ్వారం వన్యప్రాణి సంరక్షణ కేంద్రం వంటి ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి అవకాశాలను పరిశీలించాలని, తాడోబా వైపు వెళ్లే మార్గంలో మంచిర్యాల జిల్లాలో పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి మంచి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. పర్యాటకం ద్వారా వచ్చే ఆదాయాన్ని పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి సముచితంగా వినియోగించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లాలోని పర్యాటక ప్రాంతాలపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించేందుకు పాఠశాల విద్యార్థులను వివిధ పర్యాటక ప్రదేశాలకు ఎక్స్కర్షన్‌లకు తీసుకెళ్లేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థులకు పర్యాటకంపై క్విజ్‌లు, పోటీ పరీక్షలు నిర్వహించడం ద్వారా పర్యాటక ప్రాధాన్యతపై అవగాహన పెంపొందించవచ్చని, ప్రజలు, అధికారులు, సంబంధిత శాఖలు సమిష్టిగా కృషి చేస్తే జిల్లాలో పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేయవచ్చని తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) మాట్లాడుతూ, పర్యాటక అభివృద్ధిలో భాగంగా జిల్లాలోని గూడెం సత్యనారాయణ స్వామి ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించి పనులు కొనసాగుతున్నాయని, గోదావరి పుష్కరాలు ప్రారంభమయ్యే నాటికి పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గాంధారి ఖిల్లా, సింగరేణి సంస్థ ద్వారా నల్ల బంగారమైన బొగ్గు నిల్వల వెలికితీత వంటి జిల్లాలోని చారిత్రక, పారిశ్రామిక విశేషాలను పర్యాటక రంగం ద్వారా ప్రజలకు పరిచయం చేయవలసిన అవసరం ఉందని తెలిపారు. పర్యాటక ప్రదేశాలు ప్రజలకు ఆహ్లాదాన్ని అందించడంతో పాటు చారిత్రక, సాంస్కృతిక అంశాలను ప్రాచుర్యంలోకి తీసుకువస్తాయని తెలిపారు. జ్ఞాన భారతం కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని పురాతన మాన్యుస్క్రిప్టులను గుర్తించే ప్రక్రియ కొనసాగుతుందని, వాటిని సంరక్షించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం ద్వారా జిల్లాలోని చారిత్రక వారసత్వాన్ని మరింత ప్రాచుర్యంలోకి తీసుకురావచ్చని తెలిపారు. వివిధ పర్యాటక ప్రాంతాలను అనుసంధానిస్తూ టూరిజం సర్క్యూట్‌లను అభివృద్ధి చేయవలసిన అవసరం ఉందని తెలిపారు.ఈ సందర్భంగా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో పాఠశాల, ఇంటర్మీడియట్ స్థాయిలో పర్యాటకంపై నిర్వహించిన వ్యాసరచన, క్విజ్, పెయింటింగ్ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వీరనారి చాకలి ఐలమ్మ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకం

### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 26:**

భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం వీరనారి చాకలి ఐలమ్మ చేసిన పోరాటం అందరికీ స్ఫూర్తిదాయకమని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య తెలిపారు. శనివారం చాకలి ఐలమ్మ జయంతిని



పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ జయంతి వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు, వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి నీరటి రాజేశ్వరి, కుల సంఘాల ప్రతినిధులతో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి, చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య మాట్లాడుతూ, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాటం చేసిన వీరవనిత చాకలి ఐలమ్మ అని తెలిపారు. ఆత్మగౌరవం కోసం నాటి దొరల రాచరిక పాలనను వ్యతిరేకిస్తూ ఐలమ్మ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని తెలిపారు. చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని, ధైర్యసాహసాలను గుర్తిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఐలమ్మ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం ద్వారా వారి త్యాగాలు, ఆశయాలు, పోరాట స్ఫూర్తి భవిష్యత్ తరాలకు అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వయోవృద్ధుల సంక్షేమం, సాధికారతకు ప్రత్యేక కార్యక్రమాలు.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 26:**

వయోవృద్ధుల సంక్షేమం, సాధికారతకు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, సంక్షేమ శాఖ అధికారులతో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం--2026 ను పురస్కరించుకొని వయోవృద్ధుల సంక్షేమం, సాధికారత వారోత్సవాలు సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, వయవృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. వారోత్సవాలలో భాగంగా వయోవృద్ధుల ఆరోగ్యం, భద్రత, డిజిటల్ అవగాహన, సామాజిక అనుసంధానం, చట్టపరమైన హక్కులు,



సంక్షేమం వంటి అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 28న సైబర్ భద్రత, డిజిటల్ అక్షరాస్యత, వయోవృద్ధులపై వేధింపుల నుంచి రక్షణపై అవగాహన, 29న తరతరాల మధ్య అనుబంధం, పరస్పర అభ్యాసం కార్యక్రమాలు, 30న చురుకైన వృద్ధాప్యం, ఆరోగ్య పరిరక్షణ, వాకథాన్, అక్టోబర్ 1న రాష్ట్ర, జిల్లా స్థాయిలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తల్లిదండ్రులు, వయోవృద్ధుల పోషణ, సంక్షేమ చట్టం--2007, నియమాలు--2011 ప్రకారం వయోవృద్ధులకు అందుబాటులో ఉన్న హక్కులు, రక్షణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని, వయోవృద్ధులపై నిర్లక్ష్యం, వేధింపులు, ఇతర సమస్యలు ఎదురైనప్పుడు సంబంధిత అధికారులను సంప్రదించాలని తెలిపారు. వయోవృద్ధుల సంక్షేమం, రక్షణకు సంబంధించిన హెల్ప్‌లైన్ నంబర్ 14567 కు ఫోన్ చేసి సహాయం పొందవచ్చని, పోలీస్ హెల్ప్‌లైన్ 100ను సంప్రదించవచ్చని తెలిపారు. వయోవృద్ధుల పట్ల కుటుంబ సభ్యులు, సమాజంలోని ప్రతి ఒక్కరూ గౌరవం, భద్రత, సహకారం అందిస్తూ వారి సంతోషకరమైన, ఆరోగ్యకరమైన జీవనానికి తోడ్పడాలని తెలిపారు. శనివారం వృద్ధాప్య గృహాల కోసం సామర్థ్య నిర్మాణ కార్యక్రమాలలో భాగంగా జిల్లాలోని వయోవృద్ధుల డే కేర్ సెంటర్‌లో ఉచిత మెగా శిబిరం నిర్వహించడం జరిగిందని తెలిపారు. వైద్య శిబిరంలో వయోవృద్ధులకు బిపి, షుగర్, కంటి పరీక్షలు, ఎముకల సాంద్రత పరీక్షలు నిర్వహించడం జరిగిందని, వయస్సుతో వచ్చే కీళ్ల నొప్పులు, మానసిక ఒత్తిడి, జ్ఞాపకశక్తి సంబంధిత సమస్యలపై వైద్యులు కౌన్సెలింగ్ అందించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, వయోవృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దాపూర్ గ్రామంలో చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

**సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..**

సదాశివపేట మండలం పెద్దాపూర్ గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, చాకలి ఐలమ్మ అభిమానులు, గ్రామస్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. చాకలి ఐలమ్మ ధైర్యసాహసాలు, పోరాట స్ఫూర్తిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా రాదేశ్యామ్ పంతులు తన వంతు సహాయంగా పది వేలు ప్రకటించారు.గ్రామంలో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ద్వారా ఆమె సేవలు, పోరాట స్ఫూర్తి భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని రజక సహకార సంఘం అధ్యక్షులు మహేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మనీష బాలరాజ్ గౌడ్,ఉప సర్పంచ్ సందీప్, మాజీ సర్పంచ్ రాదేశ్యామ్ రావు పంతులు, కోడూరు శ్రీశైలం, శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి రాములు, వేణుగోపాల్, వార్డు సభ్యులు సత్యనారాయణ గౌడ్,



బీర్బల్,సామెల్, ప్రకాశం, నరహరి గౌడ్, బిక్షపతి యాదవ్, అరుణ్ యాదవ్ ప్రజలు, నాయకులు, యువత, మహిళలు తదితరులు పాల్గొని చాకలి ఐలమ్మకు ఘన నివాళులు అర్పించారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..**

సదాశివపేట మండలం పెద్దాపూర్ గ్రామంలో శనివారం చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు రజక సహకార సంఘం అధ్యక్షులు మహేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో రజక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ చిత్రపటానికి ప్రజాప్రతినిధులు,గ్రామ పెద్దలు,మహిళలు, యువత పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ ధైర్యసాహసాలను ఈ సందర్భంగా పలువురు స్మరించుకున్నారు.ఆమె ఆశయాలను నేటి తరానికి తెలియజేయడంతో పాటు, సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మనీష బాలరాజ్ గౌడ్,ఉప సర్పంచ్ సందీప్, మాజీ సర్పంచ్ రాదేశ్ రావు పంతులు, కోడూరు శ్రీశైలం, శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి రాములు, వేణుగోపాల్, వార్డు సభ్యులు సత్యనారాయణ గౌడ్, బీర్బల్,సామెల్, ప్రకాశం, నరహరి గౌడ్, బిక్షపతి యాదవ్, అరుణ్ యాదవ్ ప్రజలు, నాయకులు, యువత, మహిళలు తదితరులు పాల్గొని చాకలి ఐలమ్మకు ఘన నివాళులు అర్పించారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

## ఆట

# ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యాకు మళ్లీ గాయం.. కివీస్‌తో సిరీస్‌కు దూరం



న్యూఢిల్లీ: ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా( మళ్లీ గాయపడ్డాడు. కొత్తగా అతని కుడి కాలికి గాయమైంది. దీంతో న్యూజిలాండ్‌తో జరగనున్న సిరీస్‌కు అతను దూరం కానున్నాడు. బెంగుళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో కోలుకుంటున్న హార్దిక్ పాండ్యా.. ఫీల్డింగ్ చేస్తున్న సమయంలో గాయంతో ఇబ్బందిపడ్డాడు. కుడి కాలి మోకాలు కింద భాగంలో అతనికి తీవ్రంగా నొప్పి వచ్చింది. అయితే స్కానింగ్ రిపోర్టుల ఆధారంగా అతను కనీసం మూడు వారాల పాటు రెస్టు తీసుకోవాల్సి ఉంటుంది. వాస్తవానికి సెప్టెంబర్ 20వ తేదీనే అతను భారత జట్టుతో కలవాల్సి ఉంది. ఇక అక్టోబర్ 6వ తేదీ నుంచి ఆస్ట్రేలియా–ఏ జట్టుతో జరిగే వన్డే సిరీస్‌కు అతను ఎంపికయ్యాడు. కానీ తాజా స్కానింగ్ రిపోర్టు వల్ల అతను క్రికెట్‌కు దూరం కావాల్సి వస్తోంది. బీసీసీఐ మెడికల్ ప్యానెల్ హెడ్ డాక్టర్ దిన్‌షా పర్దివాలా ఆ రిపోర్టులను పరిశీలించారు.న్యూజిలాండ్‌తో జరిగే టీ20 సిరీస్ అక్టోబర్ 22వ తేదీ నుంచి ప్రారంభంకానున్నది. ఆ తర్వాత వన్డే సిరీస్ జరుగుతుంది. అయితే అప్పటి వరకు హార్దిక్ పాండ్యా కోలుకోవడం అసంభవంగా కనిపిస్తున్నది. వాస్తవానికి ఆసియా గేమ్స్‌లో ఆడేందుకు పాండ్యా జపాన్ వెళ్లాలని బీసీసీఐ భావించింది. వీసా వర్క్ కోసం అతని పాస్‌పోర్టు కూడా తీసుకున్నది. కానీ ఆఫ్ఘనిస్తాన్‌తో టీ20 సిరీస్‌కు ముందు అతను సడెన్‌గా నొప్పితో బాధపడ్డాడు. కొన్ని రోజుల పాటు రెస్టు తీసుకోవాలని అతనే భావించాడు. అయితే ఫిట్‌నెస్ పరీక్షలో అతనికి మళ్లీ నొప్పి రావడంతో కివీస్ సిరీస్ నుంచి తప్పుకోవాల్సి వస్తోంది. ఒకవేళ ఫిట్ అయితే పాండ్యా మళ్లీ జింబాబ్వేతో జరిగే వన్డే సిరీస్‌లో ఆడే అవకాశం ఉంటుంది.

# 44 ఏండ్ల నిరీక్షణకు తెర.. ఆసియా క్రీడల మారథాన్‌లో భారత్‌కు రజతం



ఆసియా క్రీడల్లో భారత అథ్లెట్ సావన్ బర్వాల్ చరిత్ర సృష్టించాడు. పురుషుల మారథాన్‌లో రజత పతకం సాధించి.. ఈ విభాగంలో భారత్ 44 ఏండ్ల నిరీక్షణకు తెరదించాడు. జపాన్‌లోని నాగోయాలో శనివారం జరిగిన ఫైనల్లో బర్వాల్ 2 గంటల 11 నిమిషాల 37 సెకన్లలో రేసును పూర్తి చేశాడు. దీంతో వ్యక్తిగత అత్యుత్తమ ప్రదర్శనతో పాటు కొత్త జాతీయ రికార్డును నమోదు చేశాడు.మారథాన్‌లో భారత్ చివరిసారిగా 1982 ఢిల్లీ ఆసియా క్రీడల్లో పతకం సాధించింది. అప్పట్లో హోసూర్ కుక్కప్ప సీతారామ కాంస్య పతకం గెలిచారు. తాజాగా బర్వాల్ రజతం సాధించడంతో 44 ఏండ్ల తర్వాత భారత్‌కు ఈ విభాగంలో మళ్లీ పతకం దక్కింది.

ఎవరీ సావన్ బర్వాల్?

సావన్ బర్వాల్ హిమాచల్‌ప్రదేశ్‌లోని మండి జిల్లా జోగిందర్‌నగర్ ప్రాంతానికి చెందినవాడు. చిన్నతనంలో ప్రత్యేకంగా రన్నర్ కావాలనే లక్ష్యంతో క్రీడల్లోకి రాలేదు. పాఠశాల స్థాయిలో పరుగుపందేల్లో పాల్గొంటూ జిల్లా, రాష్ట్ర స్థాయిలో పతకాలు సాధించడంతో అథ్లెటిక్స్‌పై ఆసక్తి పెంచుకున్నాడు. 2019లో భారత సైన్యంలో చేరిన తర్వాత క్రీడను వృత్తిగా కొనసాగించాడు.మారథాన్‌కు మారకముందు బర్వాల్ ఎక్కువగా ట్రాక్ ఈవెంట్లలోనే పోటీపడ్డాడు. 5,000 మీటర్లు, 10,000 మీటర్లతోపాటు ఇతర దీర్ఘదూర పరుగుల్లో పాల్గొన్నాడు. 2025 నేషనల్ గేమ్స్‌లో 5,000, 10,000 మీటర్లలో స్వర్ణాలు సాధించడంతో పాటు మీట్ రికార్డులు నమోదు చేశారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సినిమా
CINEMA

# లవ్ వార్' మూవీ నుండి అలియాభట్ ఫస్ట్ లుక్



ం
✓ణబీర్ కపూర్ ఫస్ట్ లుక్‌ను విడుదల చేసిన తర్వాత సంజయ్ లీలా భన్సాలీ తెరకెక్కిస్తున్న 'లవ్ ౘ వార్' చిత్రంలో అలియా భట్ ఫస్ట్ లుక్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో అలియా ఇంతకుముందెన్నడూ కనిపించని గ్లామరస్ లుక్‌లో మెరిసింది. 2027లో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో 'లవ్ ౘ వార్' ఒకటి. ఈ సినిమాలో సంజయ్ లీలా భన్సాలీ తన గత చిత్రాలకు భిన్నమైన ఆధునిక ప్రపంచాన్ని చూపించబోతున్నారు. మేకర్స్ సోషల్ మీడియాలో అలియా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. విడుదలైన ఈ పోస్టర్‌లో అలియా స్లిట్ స్కర్ట్, ప్రత్యేకమైన హెడ్‌పీస్‌తో కుర్చీలో కూర్చుని కనిపించింది. ఆమె లుక్, స్టైలింగ్, హావభావాలు రెట్రో ఫీల్‌ను అందిస్తున్నాయి. ఈ పాత్రలో అలియా పూర్తిగా కొత్త అవతార్‌లో కనిపించనుందని పోస్టర్ చూస్తే అర్థమవుతోంది. సంజయ్ లీలా భన్సాలీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'లవ్ ౘ వార్'లో రణబీర్ కపూర్, అలియా భట్, విక్కీ కౌశల్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం 2027 జనవరి 21న హిందీ, తమిళం, తెలుగు భాషల్లో ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.



# తెలుగు టెలివిషన్ 24 క్రాఫ్ట్స్ తో ఏపీ ఎఫ్డిసి చైర్మన్ భరత్ భూషణ్ చర్చలు

ఆంధ్రప్రదేశ్ సినీ, టీవీ, నాటక రంగాల నంది అవార్డులకు సంబంధించి ఇటీవల ఏపీ ఎఫ్డిసి నుండి ప్రకటన వచ్చిన విషయం అందరికీ తెలిసిందే. దీనికి సంబంధించి ఏపీ ఎఫ్డిసి చైర్మన్ భరత్ భూషణ్ గారు, ఎఫ్డిసి సభ్యులు బుర్ర సాయి మాధవ్ గారు, మీర్ గారు, టివి ౘ ఓటీటీ సౌత్ ప్రెసిడెంట్ ప్రసాద్ రావు గారు, టీవీ ఫెడరేషన్ ప్రెసిడెంట్ నాని గారు, తెలుగు చిత్ర నిర్మాతల మండలి సెక్రటరీ తుమ్మల ప్రసన్న కుమార్ గారు, టీవీ రంగానికి చెందిన 24 క్రాఫ్ట్స్ వ్యక్తులతో చర్చలు జరపడం జరిగింది. ఈ చర్చలలో భరత్ భూషణ్ గారు గత కొన్ని సంవత్సరాలుగా నిలిచిపోయిన నంది అవార్డులను త్వరలోనే అందజేస్తామని తెలిపారు. 2017 నుండి 2024 వరకు ఉన్న అవార్డులను ఏ విధంగా ఇస్తారనే విషయాన్ని త్వరలో ప్రకటిస్తామని, 2025 సంవత్సరం నుండి నంది అవార్డులు ప్రతి సంవత్సరం ఇస్తామని ప్రకటించారు. అలాగే ఈ అవార్డుల ఫంక్షన్ తిరుపతిలో ఒక్క రోజులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి సమక్షంలో నవంబర్ చివరిలో లేదా డిసెంబర్ మొదటి వారంలో అవార్డుల ఫంక్షన్ ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తున్నట్లు భరత్ భూషణ్ తెలిపారు. అలాగే టీవీ రంగానికి సంబంధించిన పలు ప్రోగ్రాములు లేదా షూటింగులు ఆంధ్రప్రదేశ్ లో జరిగే విధంగా చూడాలని ఆయన కోరారు. కేవలం కొంతవరకు మాత్రమే ఆంధ్రప్రదేశ్లో షూటింగ్ చేయడం కాకుండా వీలైనంత వరకు అధికంగా అక్కడ షూటింగ్ జరిగే విధంగా చూడాలని ఆయన టీవీ రంగం వారిని కోరారు. ఈ సందర్భంగా టీవీ రంగం నుండి ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు మాట్లాడుతూ టీవీ రంగానికి సంబంధించిన షూటింగులు ఆంధ్రప్రదేశ్లో తప్పకుండా చేస్తామని కానీ వారికి అక్కడ ప్రభుత్వం పూర్తి సహకారం అందేలా చూడాలని వారు ఎఫ్డిసి చైర్మన్ భరత్ భూషణ్ గారికి విన్నవించుకున్నారు.

# 'హాయ్' మూవీ సెప్టెంబర్ 25 నుంచి తమిళ జీ5లో స్ట్రీమింగ్

భారతదేశంలోని అగ్రశ్రేణి సూపర్‌స్టార్స్ నటించిన పలు బ్లాక్‌బస్టర్ చిత్రాలను ప్రేక్షకులకు అందించిన తమిళ జీ5 తన విజయ పరంపరను కొనసాగిస్తోంది. 'జననాయగన్'కు లభించిన అద్భుతమైన స్పందన తర్వాత, ఇప్పుడు నయనతార, కవిన్ నటించిన 'హాయ్' చిత్రంతో ప్రేక్షకులను అలరించటానికి సిద్ధమవుతోంది. విభిన్నమైన ప్రేమకథగా తెరకెక్కిన ఈ చిత్రం.. నేటితరం సంబంధాలను సరికొత్త కోణంలో ఆవిష్కరిస్తూ, హృదయాన్ని హత్తుకునే ప్రేమకథగా అలరించనుంది. నయనతార, కవిన్ ప్రధాన పాత్రల్లో నటించిన 'హాయ్' చిత్రం.. నేటితరం సంబంధాలు, ప్రేమను హృదయానికి హత్తుకునేలా, భావోద్వేగంగా ఆవిష్కరిస్తుంది. నయన్, కవిన్ ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలవగా.. తెరపై వారి కెమిస్ట్రీ కథకు మరింత అందాన్ని తీసుకొచ్చింది. నయనతార.. ఆత్మవిశ్వాసం, హుందాతనం, స్వతంత్ర భావాలున్న మహిళ పాత్రలో సహజంగా ఒదిగిపోయారు. ఇక కవిన్.. నిజాయతీ, అమాయకత్వం కలగలిసిన యువకుడిగా ఆకట్టుకున్నారు. అతడి పాత్రలో కనిపించే సున్నితమైన భావోద్వేగాలు ప్రేక్షకులకు వెంటనే కనెక్ట్ అయ్యేలా ఉంటాయి. ఇద్దరి నటన సహజత్వం ఉట్టిపడేలా, ఎప్పటికీ గుర్తుండిపోయే పాత్రలను ఆవిష్కరించాయి. విష్ణు ఎడవన్ దర్శకత్వం వహించిన 'హాయ్'.. ప్రేమలో బాధ, తిరస్కరణలు ఎదురైనప్పటికీ ప్రేమ కోసం వెతకడం ఆపని ఓ యువకుడి కథను చెబుతుంది. మరోవైపు కుటుంబ సమస్యలతో సతమతమవుతూ, తనకు ఇష్టం లేని పెళ్లి నుంచి తప్పించుకోవాలని ప్రయత్నించే ఓ యువతి కథ కూడా ఇందులో ఉంటుంది. వీరిద్దరి జీవితాలు అనుకోకుండా కలిసిన తర్వాత.. ప్రేమ, అంగీకారం, తమను తాము తెలుసుకునే ప్రయాణం మొదలవుతుంది. ఈ చిత్రంలో ఇంకా ప్రముఖ నటీనటులు రాధికా శరత్‌కుమార్, దివంగత నటుడు కె. భాగ్యరాజ్, ప్రభు తదితరులు నటించారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# రైతులకు తీపి కబురు

## -- డిజిటల్ సేవల కోసం 'ఫార్మర్ రిజిస్ట్రీ'
## -- సెప్టెంబర్ 30 వరకు ప్రత్యేక నమోదు డ్రైవ్

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**

?రైతాంగానికి ప్రభుత్వ పథకాలు, వ్యవసాయ సేవలు సులభంగా, పారదర్శకంగా అందించేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిన 'అగ్రిస్టాక్ -- ఫార్మర్ రిజిస్ట్రీ' నమోదు ప్రక్రియ ఊపందుకుంది. ఈ నెల సెప్టెంబర్ 30 వరకు జిల్లాలోని అన్ని గ్రామాల్లో ప్రత్యేక నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నల్గొండ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వినోద్ తెలిపారు.



**రైతు వేదికలు / గ్రామాలు...**

రైతులు తమ ఆధార్ కార్డు, భూమి పత్రాలు (పట్టాదారు పాస్ పుస్తకం) లింక్ అయిన మొబైల్ ఫోన్‌తో సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి ని కలవవచ్చు. సమీపంలోని మీ-సేవా కేంద్రాలకు వెళ్లి కూడా వివరాలను డిజిటల్‌గా నమోదు చేసుకోవచ్చు.

**ముఖ్య ప్రయోజనాలు..**

పిఎం - కిసాన్, కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాల వ్యవసాయ సంక్షేమ పథకాలు నేరుగా అర్హులకు అందుతాయి.

వరి, పత్తి తదితర పంటలను మద్దతు ధరకు అమ్ముకోవడానికి ఈ రిజిస్ట్రేషన్ తప్పనిసరి. రసాయన ఎరువుల బుకింగ్, బ్యాంకుల ద్వారా పంట రుణాల ఆమోదం వేగవంతమవుతుంది.?ఫార్మర్ రిజిస్ట్రీ పూర్తి చేసుకోకపోతే భవిష్యత్తులో ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిలిచిపోయే అవకాశం ఉంది. కావున రైతులందరూ కాలయాపన చేయకుండా ఈనెల 30 లోపే తమ వివరాలను నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వినోద్ రైతులకు విజ్ఞప్తి చేశారు.

# చాకలి ఐలమ్మ పోరాట పటిమ భావితరాలకు ఆదర్శం

## -- జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



**అక్షరకలం నల్గొండ**

భూమికోసం, సమానత్వం కోసం పోరాటం చేసిన వీరవనిత చాకలి ఐలమ్మ అని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. చాకలి ఐలమ్మ 131 వ జయంతిని పురస్కరించుకొని శనివారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని నాగార్జునసాగర్ రోడ్ లో ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ వరంగల్ జిల్లా కిష్టాపురంలో 1895 లో జన్మించిన చాకలి ఐలమ్మ పేదల భూమి కోసం ఎనలేని కృషి చేశారని అన్నారు. అప్పటి దేశ్ ముఖ్ లకు ఎదురొడ్డి నిలిచిన వీరవనితగా పేరు పొందారన్నారు. దొరల గడీలను తెంచుకొని సమానత్వం కోసం ఆమె కృషిచేశారని తెలిపారు. స్వాతంత్ర్యానంతరం కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియాలో చేరి పేద ప్రజల సంక్షేమం కోసం కృషిచేసిన వీరవనిత చాకలి ఐలమ్మ స్ఫూర్తి, పోరాట పటిమ, సమానత్వం కోసం ఆమె చేసిన కృషి భావితరాలకు ఆదర్శనీయమన్నారు. విశ్రాంత ఐఏఎస్ చోల్లేటి ప్రభాకర్ ,జిల్లా బీసీ సంక్షేమ అధికారి సంజీవ ,ఐలమ్మ ఉత్సవాల రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండూరు సత్యనారాయణ, భవన నిర్మాణ కమిటీ సభ్యులు రాములు, చెన్నయ్య, సత్తయ్య, సునీత, జిల్లా ఎన్జీవో ప్రతినిధులు మురళి, శంకర్ రెడ్డి తదితరులు చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన నివాళు లర్పించారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, కలెక్టర్ కార్యాలయ ఏవో మోతిలాల్, కార్యాలయ సిబ్బంది, తదితరులు చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# ప్రజలకు, అధికారులకు కృతజ్ఞతలు

## --నల్గొండలో ప్రశాంతంగా వినాయక నిమజ్జనం
## --జిల్లా కలెక్టర్, ఎస్పీ

**అక్షరకలం నల్గొండ**

నల్గొండ జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా వినాయక నిమజ్జనం ప్రశాంతంగా, సవ్యంగా నిర్వహించేలా సహకరించిన జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు,గణేష్ ఉత్సవ కమిటీల సభ్యులు,అధికారులు,సిబ్బందికి జిల్లా కలెక్టర్ బి.చంద్ర శేఖర్, ఎస్పి శరత్ చంద్ర పవర్ లు కృతజ్ఞతలు తెలిపారు. శనివారం



కొంతమంది కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంలో గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించడం లో జిల్లా యంత్రాంగానికి సహకరించినందుకు జిల్లా కలెక్టర్,ఎస్ పి లు వచ్చిన కొంత మంది సభ్యులను అభినందించడమే కాకా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎస్పి లు మాట్లాడుతూ జిల్లాలో అందరి సహకారంతో గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా ముగిసిందన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా ప్రణాళికలు రూపొందించుకొని, సూచనలు పాటిస్తూ ప్రజలు, అధికారులు,సభ్యులు సమన్వయం చేసుకుంటూ గణపతి నవరాత్రులు విజయవంతంగా ముగించడం చాలా సంతోషంగా ఉందని కలెక్టర్ అన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, డిఆర్ఓ దశరధ, తదితరులు ఉన్నారు.

# గొట్టిపర్తిలో 30 పడకల ఆసుపత్రి నిర్మించాలని ఎమ్మార్వో కు వినతి



**తుంగతుర్తి సెప్టెంబర్ 26 (అక్షర కలం )**

తుంగతుర్తి మండలం గొట్టిపర్తి గ్రామంలో 30 పడకల ఆసుపత్రిని నిర్మాణం అనుమతి ఇవ్వాలని తాసిల్దార్ను దయానంద కు సర్పంచ్ చిలకల మంజుల వెంకన్న వినతిపత్రం అందజేశారు. మండలంలో సాంక్షన్ అయిన 30 పడకల ఆసుపత్రి నిర్మాణ స్థలం మా గొట్టిపర్తి గ్రామ పంచాయితీలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 578,697 యందు సుమారు రెండు ఎకరాల భూమి ఉన్నది. గొట్టిపర్తి గ్రామం చుట్టూగల 10 గ్రామాలకు సౌకర్యంగా ఉంటుంది. ఈ భూమి మెయిన్ రోడ్డు ఉన్నది. రవాణా సౌకర్యాలకు అందుబాటులో ఉంటుంది. ఈ భూమి 10 గ్రామాల మధ్యలో ఉంటుంది ఈ గ్రామాలు రావులపల్లి, రావులపల్లి ఎక్స్ రోడ్డు, మానా పురం , వేనుకుంట తండా, వెంపటి, దేవునికుంట తండా, కుక్కడం, గుమ్మడవెల్లి, కుంటపల్లి బాపన బాయ్ తండా, ఆయా గ్రామాల ప్రజాభిప్రాయం కొరకు గొట్టిపర్తి గ్రామంలో 30 పడకల ఆసుపత్రిని నిర్మాణం కొరకు అనుమతి ఇవ్వాలని తాసిల్దార్ను కోరారు.

# నిరంతరం జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి --- జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి.

**చండూరు: అక్షర కలం**

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ - ( ఐజేయు ) చండూరు మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అక్రిడేషన్ కార్డుల, ఇంటి స్థలాలు, హెల్త్ కార్డుల, సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న ఏకైక సంఘం టి యు డబ్ల్యు జే (ఐ జే యు) అని కొనియాడారు. మరియు దేశ వ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారం కోసం,ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (×జీఖ) పిలుపు మేరకు,నల్లగొండ జిల్లాలో అక్టోబర్ 2, తేదీ అన్ని మండల కేంద్రంలో వినతి పత్రాలు, మరియు ఆందోళనను విజయవంతం చేయాలని, మరియు మూడవ తారీకు శనివారం స్థానిక జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో మీడియా అకాడమీ మరియు టి యు డబ్ల్యుజే ( ఐజేయు) నల్లగొండ జిల్లా సమిష్టిగా నిర్వహిస్తున్న ఆర్టిఫిషల్ ఇంటెలిజెంట్, సోషల్ మీడియా పై నిర్వహించే అవగాహన సదస్సుకు జర్నలిస్టు మిత్రులు అందరూ హాజరై జర్నలిస్టు వృత్తిలో నైపుణ్యత



సాధించాలని వారు కోరారు. చండూరు మండలంలో నూతనంగా ఎన్నికైన జర్నలిస్టు కమిటీ మండల అధ్యక్షులుగా కర్నాటి వెంకటేశం, ప్రధాన కార్యదర్శిగా ఆడెపు శంకర్, కోశాధికారిగా నారాబత్తుల రవీంద్రచారిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు వారికి శాలువాలతో, సత్కరించడం జరిగింది. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు నాయకులు అభినందనలు తెలిపారు. అనంతరం జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించారు, ప్రత్యేకంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు, జర్నలిస్టుల సంక్షేమం, వృత్తిపరంగా ఎదురవుతున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని నాయకులు తెలిపారు.జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి యూనియన్ తరఫున ఐక్యంగాపనిచేయాలని, అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అందేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని వారు అన్నారు. నూతన కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం మరింత చురుకుగా పనిచేస్తామని నూతన కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి దోటి శ్రీనివాస్, చిన్న పత్రికల సంఘం నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు పాటల వెంకన్న, జిల్లా సహాయ కార్యదర్శులు కేసాని శ్రీధర్‌రెడ్డి, మొగుదాల వెంకటేశంగౌడ్, నియోజకవర్గ అధ్యక్షులు రాపోలు ప్రభాకర్,ఎజాస్, నటవ కృష్ణారావునల్ల స్వామి, ఎరుకల వంశీకృష్ణ, మాదగోని శ్రీనివాస్, బొల్లం పరమేష్,గంట శ్రీను, గంట విజయ్, సంగెపు మల్లేష్, జయకృష్ణ, ఆవుల శేఖర్, సంగెపు మల్లిఖార్జున్, దోటి లింగస్వామి, అబ్బరబోయిన రవి పలువురు జర్నలిస్టులు, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు

# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం

**తుంగతుర్తి సెప్టెంబర్26 ( అక్షరకలం)**

భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం పోరాడిన తెలంగాణ వీరనారి చాకలి (చిట్యాల) ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని మండల పార్టీ అధ్యక్షుడు రేగటి రవి అన్నారు. శనివారం మండల కేంద్రంలో తెలంగాణ వీరనారి చాకలి (చిట్యాల) ఐలమ్మ 131వ జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ... తెలంగాణ ప్రజల తెగువ, పోరాట స్ఫూర్తిని చాటి చెప్పిన నిప్పు కనిక చాకలి ఐలమ్మ అని కొనియాడారు.. అనగారిణ వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం చిరస్మరణీయమని కొనియాడారు. ఆమె పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని అన్నారు.. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ గుడిపాటి సైదులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకన్న, పాల్గొన్నారు.



# దివ్యాంగులకు ఉచిత సహాయ ఉపకరణాలు

## -- ప్రత్యేక గుర్తింపు శిబిరాల షెడ్యూల్ విడుదల

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**

నల్లగొండ జిల్లా దివ్యాంగులకు ఉచిత సహాయ ఉపకరణాల పంపిణీకై ప్రత్యేక గుర్తింపు శిబిరాలు?భారతీయ కృత్రిమ అవయవాల తయారీ సంస్థ హైదరాబాద్ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లాలోని 33 మండలాలకు చెందిన వివిధ రకాల దివ్యాంగులకు అవసరమైన ప్రత్యేక సహాయ ఉపకరణాల (బ్యాటరీ మోటరైజ్డ్ ట్రైసైకిళ్ళు, వీల్ చైర్లు, శ్రవణ యంత్రాలు, చంక కర్రలు, ఎంసీడ్ కిట్లు, సుగమ్య కేన్/స్మార్ట్ కేన్లు, ట్రైసైకిళ్ళు మొదలైనవి) పంపిణీ కోసం ప్రత్యేక అర్హత గుర్తింపు శిబిరాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి లావణ్య కుమారి ఒక ప్రకటనలో తెలిపారు.

డివిజన్ల వారీగా వివరాలు....

ఈనెల 28 న నల్లగొండ డివిజన్ మండలాలకు టీఎన్జీవోఎస్ భవన్, ప్రకాశం బజార్, నల్లగొండ. 29నమిర్యాలగూడ డివిజన్ మండలాలకు ఎంపీడీఓ కార్యాలయం / రైతు వేదిక, మిర్యాలగూడ. 30న
దేవరకొండ డివిజన్ మండలాలకు గిరిజన భవనము, దేవరకొండ. అక్టోబర్ 1న చండూర్ డివిజన్ మండలాలకుతహశీల్దార్ కార్యాలయము, చండూర్.

-- తెచ్చుకోవాల్సిన ధ్రువపత్రాలు...

డాక్టర్ సర్టిఫికేట్ (సదరం సర్టిఫికేట్), ఆదాయ ధ్రువీకరణ పత్రము / రేషన్ కార్డ్, ఆధార్ కార్డ్?పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో (1), యుడిఐడి కార్డ్,

?అర్హులైన దివ్యాంగులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా జిల్లా సంక్షేమ అధికారి కోరారు.

# బెల్ట్ షాపు లు నిషేధించాలని నిరసన

**అక్షరకలం బీబీనగర్**

యాదాద్రి భువనగిరి జిల్లా బిబినగర్ మండలం లోని రాఘవపురం గ్రామంలో పాలకవర్గం, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో గ్రామ సభలో బెల్ట్ షాపుల నిషేధంపై తీర్మానం చేయడం జరిగింది గ్రామంలో బెల్ట్ షాపులను పూర్తిగా నిషేధించాలని డిమాండ్ చేస్తూ మహిళా సంఘాలు చేపట్టిన నిరసన కార్యక్రమం విజయవంతమైంది. గ్రామంలో బెల్ట్ షాపుల కారణంగా కుటుంబాలు, యువతపై ప్రతికూల ప్రభావం పడుతోందని మహిళా సంఘాల సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. బెల్ట్ షాపులను నిషేధించాలనే లక్ష్యంతో మహిళా సంఘాలు ఐక్యంగా నిరసన చేపట్టి తమ డిమాండ్‌ను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వారి పోరాటానికి గ్రామస్థుల నుంచి కూడా మద్దతు లభించింది. మహిళా సంఘాల డిమాండ్‌కు స్పందించిన గ్రామ పాలకవర్గం బెల్ట్ షాపులను నిషేధిస్తూ తీర్మానం చేసింది. దీంతో గ్రామంలో బెల్ట్ షాపుల నిషేధం అమల్లోకి వచ్చింది. మహిళా సంఘాల ఐక్య పోరాటంతో తమ డిమాండ్ నెరవేరడం పట్ల గ్రామ మహిళలు హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలో మద్యం విక్రయాలపై నిఘా కొనసాగిస్తూ, నిషేధం సమర్థవంతంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమం లొ సర్పంచ్ సిద్దగోని శ్రీకాంత్ గౌడ్ ఉప్పసర్పంచ్ కవిత మహేష్ వార్డ్ సభ్యులు దొంతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, మహిళా సంఘల సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఏఐకేఎంఎస్ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కేటి దొడ్డి మండలం లో పోస్టర్ ఆవిష్కరణ

**జోగులాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి**

సెప్టెంబర్ 28,29,30 తేదీలలో ఖమ్మం పట్టణంలో జరిగే ఏఐకేఎంఎస్ జాతీయ 4వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమం ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు జమ్మిచేడు కార్తీక్ మట్లాడుతూ దేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకువస్తున్న రైతాంగ వ్యతిరేక విధానాలపై రైతులు కూలీలు ఏకమై పోరాడాలని వారు పిలుపునిచ్చారు. ఎన్నికలకు ముందు రైతులకు 12000 ఇస్తామని,వ్యవసాయ రంగాన్ని రక్షిస్తామని ప్రగల్బాలు పలికిన ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు వ్యవసాయాన్ని దారాదత్తం చేస్తూ నూతన వ్యవసాయ రంగ చట్టాలతో పల్లెలో నివసించే రైతులను దివాలా తీపిస్తున్నారని అన్నారు. నూతన యాప్ లను తీసుకొచ్చి ఏజెన్సీ ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం వల్ల సరైన సమయానికి ఎరువులు అందకపోవడంతో రైతుల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన చెందారు. స్వామినాథన్ కమిషన్ సూచనల ప్రకారం పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని డిమాండ్ చేశారు. స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాన్ని




రద్దు చేయాలని, ఉపాధి హామీ పథకాన్ని పాత పద్ధతిలోనే కొనసాగించాలని, విద్యుత్తు సవరణ బిల్లు, విత్తన చట్ట బిల్లు, నూతన అటవీ హక్కుల నియమాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై చర్చించి భవిష్యత్తు కర్తవ్యాలు రూపొందించుటకు జరుగుతున్న ఈ మహాసభలను రైతులు కూలీలు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసలు నర్సింలు, వీరన్న, రంగస్వామి, తాయప్ప, మారిన కర్రన్న, నర్సింలు, ఎల్లప్ప, మాదన్న, రవికుమార్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# వృద్ధుల ఆరోగ్య పరిరక్షణలో జి జి హెచ్ మహేశ్వరం ఎల్లప్పుడు ముందుంటుంది:



**మహేశ్వరం ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ బి. నాగేందర్.**

హైదరాబాద్ కరస్పాండెంట్ : ( అక్షర కలం : సెప్టెంబర్ 26 ): వృద్ధుల ఆరోగ్య పరిరక్షణలో జిజిహెచ్ మహేశ్వరం ఆస్పత్రి వైద్యులు ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటారని జి జి హెచ్ మహేశ్వరం సూపరిండెంట్ బి నాగేందర్ పేర్కొన్నారు. అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవ సందర్భంగా మహేశ్వరం ఏరియా ఆసుపత్రిలో వృద్ధులకు ఉచితంగా కంటి పరీక్షలు, బిపి, షుగర్ సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేయడం జరిగింది. ఈ యొక్క వైద్య శిబిరం సూపరింటెండెంట్ బి నాగేందర్ ఆధ్వర్యంలో, ఆప్తాల్మాలజీ హెచ్ ఓ డి డాక్టర్ రామణ్ నేతృత్వంలో నిర్వహించబడ్డాయి. మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు వికలాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ, మరియు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం నిర్వహించినట్లు సూపరిండెంట్ నాగేందర్ మీడియాతో పేర్కొన్నారు. దాదాపు 80 మంది వయోవృద్ధులను వనస్థలిపురంలో కొనసాగుతున్న జిజిహెచ్ మహేశ్వరం ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం ఆసుపత్రి సూపరిండెంట్ బి నాగేంద్ర తో పాటు హెచ్ ఓ డి డాక్టర్ రామణ్, ఆర్ ఎమ్ ఓ డాక్టర్ దామోదర్ రావు, ఎస్ సి ఎస్ ఆర్ ఎమ్ ఓ శాంతి శ్రీ, రంగారెడ్డి జిల్లా సంక్షేమ అధికారి జోష్ణ, సాకీ ఇంచార్జ్ అధికారి కృష్ణారెడ్డి, సుధాకర్ రెడ్డి, ఎఫ్ ఆర్ ఓ రాకేష్, సోషల్ కౌన్సిలర్ అనిత, లీగల్ కౌన్సిలర్లు సుధా, శ్యామల, నర్సింగ్ సూపరిండెంట్, నర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గద్వాలలో ఘనంగా ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు




**జోగులాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి**

జోగులాంబ గద్వాల జిల్లాలోని చారిత్రక, సాంస్కృతిక, పర్యాటక ప్రాంతాలను విస్తృతంగా ప్రచారం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ విద్యార్థులకు సూచించారు. నిజాం కొండ, బీచుపల్లి, అలంపూర్ ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని తెలిపారు. గద్వాల చేనేత చీరలకు ప్రచారం కల్పించడంతో పాటు చేనేత పార్కు ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. టూరిస్ట్ గైడ్ల నియామకం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ పర్యాటక అభివృద్ధితో స్థానిక యువతకు ఉపాధి, వ్యాపారులకు ఆదాయం, జిల్లాకు ఆర్థికాభివృద్ధి కలుగుతాయని తెలిపారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలకు ప్రశంసాపత్రాలు, గద్వాల మెడికల్ కళాశాలలో ఉద్యోగాలకు ఎంపికైన వారికి నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గద్వాల మున్సిపల్ చైర్ పర్సన్ జయలక్ష్మి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మనోజ్ కుమార్ రెడ్డి, జిల్లా పర్యాటక శాఖ అధికారి రామలింగేశ్వర గౌడ్, కళాశాల ప్రిన్సిపల్ షేక్ కలందర్ భాష, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యం

**యువజన కాంగ్రెస్ శ్రేణులకు మాచర్ల లక్ష్మణ్ పిలుపు**

**గద్వాల్ టౌన్ అక్షరకలం:**

రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే యువజన కాంగ్రెస్ ప్రధాన లక్ష్యమని గద్వాల అసెంబ్లీ యువజన కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మాచర్ల లక్ష్మణ్ అన్నారు. గద్వాల జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షుడు ఆర్. తిరుమలేష్ అధ్యక్షతన నిర్వహించిన యువజన కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. 2028 ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతానికి యువజన కాంగ్రెస్ నాయకులు చురుగ్గా పనిచేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. జిల్లాలో నామినేటెడ్ పదవుల్లో యువజన కాంగ్రెస్‌కు కనీసం 30 శాతం కేటాయించాలని ముఖ్యమంత్రి, టీపీసీసీ అధ్యక్షుడు, ఇతర పార్టీ ముఖ్య నేతలను కోరారు.




# మున్సిపల్ రెవెన్యూ విభాగంలో నిధుల అవకతవకలపై సమగ్ర విచారణకు డిమాండ్

**జోగులాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి**

గద్వాల మున్సిపల్ కార్యాలయంలోని రెవెన్యూ విభాగంలో నిధుల దుర్వినియోగం జరిగినట్లు వస్తున్న ఆరోపణలపై సమగ్ర విచారణ చేపట్టి, బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్‌కు వినతిపత్రం సమర్పించారు. గత మూడు రోజులుగా పలు పత్రికల్లో మున్సిపల్ రెవెన్యూ విభాగంలో సుమారు రూ.34 లక్షల నిధుల అవకతవకలు జరిగినట్లు కథనాలు వెలువడుతున్నాయని కౌన్సిలర్లు పేర్కొన్నారు. అయితే మున్సిపల్ కమిషనర్ ఇచ్చిన వివరణలో కేవలం రూ.11 లక్షల నిధుల దుర్వినియోగం



జరిగినట్లు పేర్కొన్నారని తెలిపారు. ఈ రెండు వివరాల మధ్య వ్యత్యాసంపై పట్టణ ప్రజల్లో చర్చ జరుగుతోందని పేర్కొన్నారు. ప్రజాధనానికి సంబంధించిన అంశం కావడంతో ఉన్నతాధికారులతో సమగ్ర విచారణ జరిపించి, వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని వారు కలెక్టర్‌ను కోరారు. విచారణలో అవకతవకలు జరిగినట్లు తేలితే సంబంధిత అధికారులపై తక్షణమే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ వినతిపత్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)కు కూడా సమర్పించినట్లు కౌన్సిలర్లు తెలిపారు. వినతిపత్రం సమర్పించిన వారిలో బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు చిన్న రాములు (1వ వార్డు), చంటెన్న (5వ వార్డు), టి.ఎన్.ఆర్. జగదీశ్ (7వ వార్డు), పులిపాటి వెంకటేశ్ (21వ వార్డు), టి. నర్సింహులు (20వ వార్డు), గువ్వల గోపాల్ (24వ వార్డు), మోహన్ యాదవ్ (26వ వార్డు), కమ్మరి సునిత (36వ వార్డు), జి. మంజులరాణి (37వ వార్డు) తదితరులు ఉన్నారు.

# భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా ఐలమ్మ పోరాటం.

**ఐలమ్మ స్ఫూర్తితో సామాజిక శ్రేయస్సుకు కృషి.**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.**

**జోగులాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి**

భూమి కోసం, భుక్తి కోసం భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన చాకలి ఐలమ్మ స్ఫూర్తితో సామాజిక శ్రేయస్సుకు ప్రతి



ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శనివారం వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా కలెక్టరేట్ వద్ద బిసి అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి కలెక్టర్ తో పాటు ఇతర అధికారులు, రజక సంఘం నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 1940వ దశకంలో తెలంగాణలో జరిగిన సాయుధ పోరాటంలో ఐలమ్మ ధైర్య సాహసాలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తినిస్తాయన్నారు. దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా ఐలమ్మ అలుపెరుగని పోరాటం చేశారని కొనియాడారు. ఐలమ్మ లాంటి ఎందరో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల త్యాగాల ఫలితంగా భూమిలేని నిరుపేదలందరికీ భూధాన్ ఉద్యమం లాంటి కార్యక్రమాలతో ప్రభుత్వం పెద్ద సంఖ్యలో పొలాలు ఉన్న వ్యక్తుల నుంచి భూమిని సేకరించి పంచడం జరిగిందన్నారు. ఐలమ్మ జీవిత చరిత్ర భవిష్యత్తు తరాలకు కూడా స్ఫూర్తిగా నిలవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఆమె జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. తెలంగాణ సమాజానికి ఐలమ్మ చేసిన సేవలకు గుర్తుగా కోఠి ఉమెన్స్ కాలేజీకి ఆమె పేరును పెట్టడం జరిగిందని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం పలువురు వక్తలు కూడా మాట్లాడుతూ ఐలమ్మ ఘనతలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప, అదనపు కలెక్టర్ మధుమోహన్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రాజ్ కుమార్, బీసీ అభివృద్ధి శాఖ అధికారి అక్బర్ పాషా, రజక, పలు ప్రజా సంఘాల నేతలు, పలువురు జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు స్వగ్రామం ఇనుగుర్తి కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ లో చేరిక

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నాయకత్వమే రాష్ట్రానికి,ప్రజలకు శ్రీరామరక్ష అని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర మరోసారి స్పష్టం చేశారు.రాష్ట్రంలో నెలకొన్న అస్తవ్యస్త పరిస్థితులను చూసి అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పాలనను ఛీదరించుకుంటున్నారని చెప్పారు.ఎంపీ రవిచంద్ర స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రం, చుట్టుపక్కల గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ఆ పార్టీని వీడి శనివారం హైదరాబాద్ తెలంగాణ భవన్ కు తరలివచ్చి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు సమక్షంలో గులాబీ కండువాలు కప్పుకున్నారు.మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఇనుగుర్తి ఉప సర్పంచ్ సత్తూరి యాదగిరి,ఆయనతో పాటు వచ్చిన సుమారు 500 మంది కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలకు కేటీఆర్ గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్ లోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు, మాజీ ఎంపీ మాలోతు కవిత మాట్లాడారు, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య,




మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య,రేగా కాంతారావు,మెచ్చా నాగేశ్వరరావు, పార్టీ సీనియర్ నాయకులు కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి,గెల్లు శ్రీనివాస్ యాదవ్,బానోత్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం పూర్తిగా కుంటుపడిపోవడంతో నిరాశ చెందిన కరుడుగట్టిన కాంగ్రెస్ కుటుంబాలు ఆ పార్టీకి మూకుమ్మడిగా గుడ్ బై చెప్పి బీఆర్ఎస్ లో చేరారన్నారు.ఇనుగుర్తికి ఘనమైన చరిత్ర ఉందని,కాకతీయులు కొంతకాలం ఇక్కడి నుంచే పాలన చేశారని,100 ఏండ్ల కిందటనే తెలుగు పత్రిక ప్రచురణ జరిగిందని తెలిపారు.దివంగత మాజీ ప్రధాని పీ.వీ.నర్సింహారావు తన చిన్నతనంలో ఇనుగుర్తిలోనే చదువుకున్నారని,మా ఊరు వాలీబాల్ క్రీడకు పేరుగాంచిందని, జాతీయ జట్టుకు వెంకటనారాయణ కెప్టెన్ గా వ్యవహరించారని చెప్పారు. మండల కేంద్రం ఎప్పుడో కావలసి ఉండగా,రాజకీయ కారణాల వల్ల అది కార్యరూపం దాల్చలేదని,తనతో పాటు పార్టీ నాయకులు రవీందర్ రావు,కవిత, సత్యవతి రాథోడ్,శంకర్ నాయక్ తదితరులు విజ్ఞప్తి చేయడంతో మహానేత కేసీఆర్ తమ చిరకాల ఆకాంక్షను నెరవేర్చారన్నారు.కాంగ్రెస్ నాయకులు ఇష్టారీతిగా హామీలిచ్చి ప్రజలను మోసపుచ్చి అధికారంలోకి వచ్చారని ఎంపీ రవిచంద్ర దుయ్యబట్టారు.కాంగ్రెస్ సర్కార్ అవలంబిస్తున్న తప్పుడు విధానాలను ప్రజలు నిశితంగా గమనిస్తున్నారన్నారు.మేజర్ గ్రామ పంచాయతీ ఇనుగుర్తి మాదిరిగానే మహబూబాబాద్ జిల్లా మొత్తాన్ని గులాబీ కంచుకోటగా మార్చేందుకు బీఆర్ఎస్ నాయకులందరం మరింత సంఘటితమై ముందుకు సాగుతామని ఎంపీ వద్దిరాజు చెప్పారు.కేటీఆర్ పట్ల యువతరం చాలా అభిమానం చూపుతున్నారని,వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం సాధించడం, కేసీఆర్ ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి కావడం తథ్యమని ఎంపీ వద్దిరాజు వివరించారు.ఈ సందర్భంగా "జై తెలంగాణ జైజై తెలంగాణ","జిందాబాద్ జిందాబాద్ బీఆర్ఎస్ జిందాబాద్","వర్ధిల్లాలి వర్ధిల్లాలి కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి"అనే నినాదాలతో తెలంగాణ భవన్ దద్దరిల్లింది.

# మిత్రసేన గ్రూప్ సభ్యుల ఆధ్వర్యంలో. వృద్ధాశ్రమానికి నిత్యావసర సరుకులు,పండ్లు పంపిణీ.

**అక్షర కలం / భద్రాచలం**

మానవసేవే మాధవసేవ అనే ఆశయంతో మిత్రసేన గ్రూప్ సభ్యులు సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. వైద్యుల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో భద్రాచలం కూనవరం రోడ్డులోని



సరోజినీ వృద్ధాశ్రమాన్ని సందర్శించిన మిత్రసేన సభ్యులు

వృద్ధులకు నిత్యావసర సరుకులు, పండ్లనుపంపిణీచేశారు.ఈసందర్భంగా వైద్యుల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.వృద్ధులనుస్వచ్ఛందంగా ఆదరించి, వారికి సేవలు అందించడం గొప్ప విషయమన్నారు. సరోజినీ వృద్ధాశ్రమ నిర్వాహకురాలు వృద్ధులపట్లచూపుతున్నసేవాభావాన్ని ఆయన అభినందించారు. ఆమె సేవా స్ఫూర్తితోనే "మానవసేవే మాధవసేవ" అనే ఆలోచనతో మిత్రసేన గ్రూప్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మిత్రబృందం సభ్యుల సహాయ సహకారాలతో తమ పరిధిలోని సాటి మనుషులకు చేతనైనంత సహాయంఅందించాలనే ఉద్దేశంతో ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో రాంబాబు, వెంకట్ ఉలవల, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955